26-6-1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి :63 సంచిక :26 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 15

జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

కలర్ ఆటో జెరాక్స్
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
నెల్లూరు ఫోన్ : 23649
లామినేషన్ సౌకర్యము కలదు

ఆర్టీసి ఆకతాయితనం

పోలీసుల స్వైరవిహారం



పోలీసు కాల్పుల్లో మృతిచెందిన ఆర్టీసి క్లీనర్ బాషా మృతదేహం; శవ యాత్రలో అనంతరంగా కన్పిస్తున్న ఆర్టీసి సిబ్బంది ఊరేగింపు.

మధ్యలో నలిగిపోయింది ప్రజలే!

తమల పాకుతో నువ్వొకటంటే తలుపు చెక్కతో నేనొకటంటా నన్నట్లుంది ఆర్టీసి పోలీసు వివాదం. రెండూ ప్రభుత్వ శాఖలే; ఇద్దరూ ప్రభుత్వోద్యోగులే; ఇద్దరికీ మూక బలం వుంది; ఒకరిచేతిలో తుపాకులుంటే , మరొకరి చేతిలో అంతకంటే బలమైన రాజకీయ వాదులున్నారు; ఇద్దరూ జీతాలు తీసుకొనేది ప్రజల జేబుల్లోనుంచి దండిన సొమ్మే; అదే ప్రజలను ఇద్దరూ కలిసి వారం రోజుల నుంచి అల్లాడిస్తున్నారు; జన జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారు; పంతాలు పట్టింపులకు పోయి ప్రాణాలు తీసేస్తున్నారు. ప్రభుత్వం ఎవర్నీ ఏమి చేయలేక పోతోంది. కరవమంటే కప్పకు కోపం. విడవమ్మంటే పాముకు కోపం- ఎది అనుకుంటే అది ఉత్తమం అన్నట్లుంది ప్రభుత్వ ధోరణి. ఆర్టీసి ఉద్యోగులూ బాగున్నారు-సమ్మె పాకుతో సుఖంగా విశ్రాంతి తీసుకుంటూ; పోలీసులూ బాగున్నారు-తుపాకీలోకి తూటాలెక్కించు కుంటూ; ప్రభుత్వం అంత కంటే బాగుంది- ఆర్టీసి బస్సెక్కవలసిన అవసరం దానికెప్పుడూ రాదు కాబట్టి మధ్యలో నలిగి పోతున్నది ప్రజలే.

వారం రోజుల సమ్మెకు, ఒక పోలా బలికీ, ఒకరి చావుకు, పలువురి గాయాలకు , అందరి బాధకు కారణమైన అసలు సమస్య చాలా స్వల్పమైంది. 19తేది సాయంత్రం పోత్ స్టేషన్ అండర్ బ్రిడ్జి దగ్గర ముత్తుకూరు ఆర్టీసి బస్ నిలబెట్టి వుందిందట. అది రోడ్డుకు అడ్డంగా వుండడంతో వెనుగా, ముందు ట్రాఫిక్ ఆగిపోయి వుంది౦ది. ఆ దారిన పోతుండిన ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ఖయ్యూం, ఆ డ్రైవరును రోడ్డుమధ్యలో బస్సెందుకు

> **పోలీస్ సస్పెన్షన్, డిఎస్పీ బదలీ, న్యాయవిచారణ కార్మికులమూర్ఖ పట్టుదలను సడలించలేదు తమ తొందర పాటుకు పోలీసు తగిన శిక్ష అనుభవించింది!**

నిలబెట్టావని అడిగాడట. డ్రైవరు చాలా పెడసరంగా ఎప్పుడూ నిలబెట్టేదిక్కడేనని సమాధానం చెప్పాడట. ఇద్దరి మధ్య వాదం పెరిగింది.

బస్ ప్రక్క తియ్యమంటే- నువ్వు ప్రభుత్వోద్యోగివి. నేనూ ప్రభుత్వోద్యోగినే. నీకెందుకు నేను సమాధానం చెప్పేది అన్నాడట. సిఐ కోపంతో లారీ చూపి కేసు వ్రాయడానికి ఎస్.ఆర్ అడిగాడట; డ్రైవరు ఇవ్వలేదు. ప్రక్కనున్న కానిస్టేబిల్ బస్‌లోకి ఎక్కి, కండక్టర్ దగ్గర నుంచి ఆ కాగితం తెచ్చాడు. కేసు వ్రాసిన తర్వాత సంతకం పెట్టమంటే డ్రైవరు పెట్టలేదట. సిఐ ఆ కాగితం తీసుకొనివెళ్లి పోయాడు. డ్రైవరు వెంటనే బస్సును స్టాండుకు తీసుకపోయి తనను పోలీసులు కొట్టినట్లు చెప్పాడు. ఇతర డ్రైవర్లందరూ కలిసి దాదాపు 60బస్‌లు తెచ్చి, బస్టాండ్ ఎదురుగా రోడ్డుపై నిలబెట్టి ట్రాఫిక్ బంద్ చేశారు.

అదుపునందుంచడానికి అగ్గిపుల్ల మాదిరి పనిచేసింది సంఘటన. రాత్రి 10గంటల వరకు బస్‌లు తీయించడానికి పోలీసులు మామూలు ప్రయత్నం చేశారు. సిబ్బంది విన్పించుకోలేదు. బస్టాండు లోపలి నుంచి కార్మికులు నినాదాలు చేయడం ప్రారంభించారు. ఈ డ్రామా రెండు మూడు గంటల పైన సాగింది. ఈలోగా డిఎస్పి మురళి బస్టాండు దగ్గరకు వచ్చారు. ఇనుప టోపీల పోలీసులూ రంగప్రవేశం చేశారు. మాటలతో పనిసాగేట్లు లేదనుకొన్నారో , ఏమో- పోలీసులు హఠాత్తుగా లాఠీలు ఝళిపించి అందర్నీ చెల్లా చెదురు చేశారు. బస్టాండు లోపలకు దూరి కొట్టారు. ప్రయాణీకులను కదలకుండా కూర్చోమని బెదిరించి ,ఖాకీ యూనిఫారంలో కన్పడిన వాడినల్లా చితక బాదారు. ఒక దశలో గాలిలోకి కాల్పులు జరిపారు. ఇంకొక ప్రక్క పోలీసు డ్రైవర్లు వచ్చి రోడ్లో నిలబెట్టి వుండిన బస్‌లన్నింటినీ పోలీసు పెరేడ్ గ్రౌండుకు తరలించారు.

ఈ సమయంలోనే బస్‌ల అద్దాలు పగిలాయి. పోలీసులే పగుల కొట్టారని చెప్తున్నారు. బస్టాండు లోపలి లైట్లు , హోటల్ అద్దాలు , టెలిఫోన్, ఇతర పరికరాలు సైతంపోలీసుల

కరవ 7 పేజిలో



బస్‌లు లేక వెలవెల పోతున్న నెల్లూరు ఆర్టీసి బస్టాండు



రోడ్డుపై నుంచి పోలీస్ పెరేడ్ గ్రౌండ్సుకు చేరిన బస్సులు

ఇంత ఆగం చేయాల్సిన సమస్యా ఇది?

తాను ప్రాధేయపడాల్సింది పోయి తన కాళ్ల దగ్గరకు తెచ్చుకున్నాడు!



అర్థంతరంగా తగిన వదవి

రాష్ట్రపతిగా శ్రీ శంకర దయాళ్ శర్మ ఎన్నిక ఖాయమైపోయింది. పోటీగా అంటూ జరిగితే దాంట్లో ప్రాముఖ్యత లేదని. దీనికి, వివిధ ప్రాంతాల సంయుక్త అభ్యర్థి షెట్టి. పోటీ కోసం పోటీలోకి దిగిన అభ్యర్థి ఓటమి తప్పదని తెలిసి అయన్ను రంగంలోకి దింపారు.

పివి చాణక్యానికి ప్రతిపక్షాలు బోల్తాపడ్డాయి!

ఎప్పుడో తాత ముత్తాత తాత ముత్తాత తాత ముత్తాతల కాలంలో ప్రధాని శ్రీ పివి నరసింహారావు అర్థ చాణక్యుని లగ్గర పాఠాలభ్యసించి వుండాలి; జన్మజన్మలుగా ఆ విద్య గుత్తకు ఇంగువ మాదిరి అంటుకొని వుంది ఇప్పుడు గుదాళిస్తున్నది. కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మను ఎంపిక చేయడంలో పివి ప్రదర్శించిన రాజనీతి చాణక్యం అంతింతని కాదు. తలలు పండిన మహామహా మేధావులు, హేమాహేమీలైన ప్రతిపక్షాల వారు దాని దెబ్బకు బోర్లా పడిపోయారు; గింగిరాలు తిరిగి క్రింద పడ్డారు.

రాష్ట్రపతి ఎన్నికకు ఎర్పడే ఎలక్టోరల్ కాలేజీలోని ఓట్ల లెక్క ప్రకారం ప్రధాని శ్రీ పివి ప్రతి పక్షాల ముంగిట నిలబడి ఓట్ల భిక్ష అర్థించాలి; మద్దతు కోసం వారిని ప్రాధేయపడాలి. కాని ఇప్పుడు పరిస్థితి అందుకు విరుద్ధంగా వుంది. మొత్తం ఎలక్టోరల్ కాలేజీలో 10 లక్షల 50 వేల 270 ఓట్లు వుంటే – కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలకు కలిసి వుండేది కేవలం 4 లక్షల 70 వేల 642 ఓట్లు మాత్రమే. అంటే 44.82 శాతం. దీనికి చంద్ర శేఖర్ సమాజ్ వాది జనతాదళ్, తెలుగుదేశం నుంచి చీలిన మద్దతు కాంగ్రెస్‌కు ఇచ్చి ఉపరాష్ట్రపతి పదవికి తమ అభ్యర్థిని గెల్పించుకోవచ్చునని ఆశపడింది. ఆ ఉద్దేశంతోనే అద్వాని గారు ప్రధానిని కలిసి, తమ మద్దతు కావాలంటే రెండు ఎన్నికలూ బహిష్కరిస్తామని బెదిరించారు. పివిఎం కూడా అదే ధోరణిలో వుండింది. తమ అభ్యర్థిగా శ్రీ అయ్యర్ నారాయణ్ పేరు సైతం ప్రతిపాదించారు వారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ఈ విషయమై ప్రధానితో వెలుమార్లు చర్చలు జరిపారు. ఈ రెండు ప్రధాన పక్షాలలో దేని మాట విని వుండినా ప్రధాని ప్రతిపక్షాల ఒత్తిడికి లొంగిపోయారని ఎంద పైన పడేది. రాష్ట్రపతి అభ్యర్థిని గెల్పించింది తామేనని ఆ పార్టీలు ప్రచారం చేసుకొనేవి. డాక్టర్ శర్మ పరిపూర్ణ కాంగ్రెస్ అభ్యర్థిగా పరిగణనకు వచ్చేవారు కారు. చర్చలు కొనసాగిస్తూనే , రెండు పార్టీలకు ఏదీ తెల్పిచెప్పకుండానే, సస్పెన్సులో పెట్టి, వారు స్వతహాగా కాని ఇతర ప్రతిపక్షాలతో కాని కలిసి ఒక నిర్ణయం తీసుకోకుండా చేసి హఠాత్తుగా డాక్టర్ శర్మ పేరు ప్రకటించేశారు పివి.



(దాదాపు 49 శాతం) వున్నాయి. ఈ లెక్కల ప్రకారం కాంగ్రెస్ అభ్యర్థి, ఏదో ఒక ప్రతిపక్షం సహకారం లేకుండా గెలవడం అసాధ్యం. ఆ ధైర్యంతోనే బిజెపి చాలా దిబ్బరంగా వుండింది. తమ అభ్యర్థిని ఎట్టిపరిస్థితిలోనూ పివిఎం సమర్థించలేదని బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులుండి- పివిఎం ఓటింగ్‌కు బహిష్కరించినా, లేదా తామూకూడా మూడవ అభ్యర్థిని పోటీకి పెట్టినా ప్రతిపక్షాల ఓట్లు చాలా తగ్గిపోతాయి. శర్మను సులభంగా గెల్పించుకోవచ్చు. రేపూరి రాజనీతిజ్ఞతతో ఉపరాష్ట్రపతిని తన వారినే చేయవచ్చు.

పివి ఆలోచన మాదిరి మారుపాళ్ళు నిజమైంది. బిజెపి జనతాదళ్ కలిసి పివికి తెలుసు. బిజెపి అభ్యర్థిని ఎట్టిపరిస్థితిలోనూ పివిఎం సమర్థించలేదు. రంగంలో బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులుండి- పివిఎం ఓటింగ్‌కు బహిష్కరించినా, లేదా తామూకూడా మూడవ అభ్యర్థిని పోటీకి పెట్టినా ప్రతిపక్షాల ఓట్లు చాలా తగ్గిపోతాయి. శర్మను సులభంగా గెల్పించుకోవచ్చు. రేపూరి రాజనీతిజ్ఞతతో ఉపరాష్ట్రపతిని తన వారినే చేయవచ్చు.

పివి ఆలోచన మాదిరి మారుపాళ్ళు నిజమైంది. బిజెపి జనతాదళ్ కలిసి పివికి తెలుసు. బిజెపి అభ్యర్థిని ఎట్టిపరిస్థితిలోనూ పివిఎం సమర్థించలేదని

జమీన్‌రైతు

ఏడాది పాలన

ప్రధానమంత్రి శ్రీ పివి నరసింహారావు ప్రభుత్వ తొలి వార్షికోత్సవం సంతోషదాయకంగా జరిగిపోయింది. ఇందిరాగాంధీయో, రాజీవ్ గాంధీయో నేతృత్వం వహించే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడాది పూర్తిచేసుకొని వుంటే విశేషంగా పరిగణనయ్యేది కాదు . ఢిల్లీ పీఠమధిష్టించిన ఏ కాంగ్రెస్ ప్రభుత్వమూ -1972లో ఇందిరాగాంధీ మధ్యంతర ఎన్నికలు జరిపినపుడు తప్ప- ఐదేళ్లలోగా గద్దెదిగ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధారణంగా స్థిరత్వానికి పేరుపడినవే. అయితే పివి విషయం వేరు. ఎన్నో ప్రతికూల పరిస్థితుల మధ్య ఆయన పదవిలోకి వచ్చారు. అనాటికాయనది మైనారిటీ ప్రభుత్వం. పంజాబ్ ఎన్నికలతో పాటు, పలు ఉప ఎన్నికలు జరిగినా ఇప్పటికీ పూర్తిమెజారిటీ రాలేదు. పలు కీలక విషయాలలో ఆయనకు ప్రతిపక్షాల మద్దతు స్వీకరించడం తప్పని సరైంది. ఆఖరకు బడ్జెట్ ఆమోదం కూడా అనుమానాస్పదంగా వుండింది.

ఇంకొక ప్రక్క పార్టీలోనూ బలంలేదు. ఎప్పుడూ వర్గాలకు దూరంగా వుంటూవచ్చినందువల్ల స్వంత మనుషులు లేరు. ఒకరకంగా కాంగ్రెస్‌లో పివి ఒంటరి నాయకుడు. పవార్ , అర్జున్‌సింగ్‌లు పదవికోసం గోరిదగ్గర నక్కవలె ఎదురు చూస్తున్నారు. వారిద్దరి దగ్గరా ధనబలం వుంది, జనబలం వుంది. గజకర్ణ గోకర్ణ విద్యల ద్వారా రాజకీయ బలాబలాలను తారుమారు చేసే నైపుణ్యం వుంది

ఆర్థికంగానూ ఆనాటికి దేశం దివాలా స్థితిలో వుండింది. బంగారు తాకట్టు పెట్టి విదేశీ అప్పులు తీర్చే దారుణాతి దారుణ పరిస్థితి ఏర్పడి వుండింది. పంజాబ్, అస్సాం, కాశ్మీర్‌ల సమస్యలు సరేసరి. అయోధ్య అగ్నిపర్వతపు లావా సెగ ఢిల్లీ వరకు ప్రాకివుండింది.

ఇన్ని ప్రతికూలతలమధ్య పివి గద్దెనెక్కాడు. ఆయన ప్రమాణ స్వీకారోత్సవంనాడే పదవీకాలం లెక్కలు వేశారు రాజకీయ పరిశీలకులు. ఏడాదని, రెండేళ్ళని, పదినెలలుకూడా వుండదని పందాలు కాశారు. అందువల్లే పివి ప్రభుత్వ తొలివార్షికోత్సవానికి అంత ప్రాధాన్యత . ప్రత్యేకత. తన పదవీభ్రష్టత్వానికి కాల నిర్ణయం చేసినవారి అంచనాలనే కాదు ,తన ప్రభుత్వ పనితీరుపై సందేహాలు వ్యక్తం చేసిన వారందరి నోళ్ళు మూతపడేట్లు, కళ్ళు తేలవేసే టట్లు ప్రభుత్వాన్ని సమర్థవంతంగా, ప్రశంసనీయంగా నిర్వహించారు శ్రీ పివి. తనది మైనారిటీ ప్రభుత్వమనే అభిప్రాయం ప్రజలకు ఏమాత్రం కల్గకుండా వ్యవహరించాడు. ఏకాభిప్రాయ సాధనా సూత్రంతో ప్రతిపక్షాలను మంచిచేసుకొని, పలు సమస్యలు నివారించాడు. తిరుపతి ప్లీనరీ ద్వారా పార్టీలో తనకు తిరుగులేని అధికారం వుందని ప్రపంచానికి చాటాడు. అన్నిటికీ మించి రెండింట మూడు వంతుల మెజారిటీ వున్న రాజీవ్ గాంధీ సైతం సాహసించలేని సంచలనాత్మక విధాన నిర్ణయాలలో ఆర్థిక వ్యవస్థ స్వరూప స్వభావాలనే మార్చివేశాడు. ఏడాది క్రితం అప్పుల భారంతో దివాలా తీసి వుండిన దేశాన్ని గట్టెక్కించాడు. రెండువేల కోట్లకు పడిపోయిన విదేశీమారక ద్రవ్యనిల్వలను 15వేల కోట్లకు పెంచాడు. ఆర్థిక మంత్రికి పూర్తిస్వేచ్ఛనివ్వడం ద్వారా సత్వర పారిశ్రామికాభివృద్ధికి, లైసెన్సులు నిబంధనల నరకం నుంచి విముక్తికి దోహదపడ్డాడు. పంజాబ్‌లో ఎన్నికల నిర్వహణ ద్వారా, అయోధ్య సమస్యను చాకచక్యంగా ప్రక్కకు నెట్టడం ద్వారా ఉత్తర భారతంలో అశాంతిని అదుపు చేశాడు.

వ్యక్తిగతంగా , రాజకీయంగా బలహీనుడైన నాయకుడు మైనారిటీ ప్రభుత్వ నిర్వహణ చేస్తూ ఇన్నివిజయాలు సాధించడం సాధారణ విషయం కాదు. ఆ ఘనత పివి ఒక్కడికే దక్కుతుంది. జనతా, జనతాదళ్ నేతలు మైనారిటీ పరిస్థితులలో ఎంత దారుణంగా పతనమైందీ మనకు తెలిసిందే కదా!

దేశంలోని అత్యున్నత పదవిలో వున్నప్పటికి ఒక తాత్వికుడివలె, వేదాంతి వలె, సర్వసంగ పరిత్యాగి వలె ప్రవర్తించడం వల్లనే పివి ఈ ఘనతను సాధించగల్గాడు. అపారమైన రాజకీయానుభవం, రాజనీతిజ్ఞతలతో పాటు ; మచ్చలేని నిజాయితీ, కుటుంబంపట్ల సైతం ప్రత్యేక శ్రద్ధలేని స్వార్థత్యాగం ఆయనను సమకాలీన భారత రాజకీయాలలో ఒక విలక్షణ వ్యక్తిగా నిలబెడుతున్నాయి. నిప్పులాంటి నిజాయితీయే పివికి శ్రీరామరక్ష; శ్రీ పివి నరసింహారావు ఇదే నచ్చీలత్వం, సాహసికతత్వంతో ఐదేళ్ళు పరిపాలన చేయాలని ఆకాంక్షిస్తున్నాము.

50 ఏళ్ళ క్రితం ఈ వారం

జమీన్‌రైతు

8 పేజీలు అణా

26-6-42.

ఫస్టు గ్రేడ్ కాలేజికి విరాళాలిచ్చిన దాతలు

1. శ్రీతిక్కవరపు రామి రెడ్డిగారు రు.7500
2. శ్రీదువ్వూరు నారాయణరెడ్డి గారు రు.2500
3. శ్రీపొన్నలూరు వీరాఘవరెడ్డిగారు రు.1500
4. శ్రీఇందుపూరు వెంకురెడ్డిగారు రు.1000
5. శ్రీఅత్రివరపు వెంకట్రామిరెడ్డిగారు రు.1000
6. శ్రీపెళ్లకూరు దశరథరామిరెడ్డిగారు
7. శ్రీగూడూరు గుప్తదానం రు.1000
8. శ్రీవినుగ రాఘవరెడ్డిగారు

అప్పటి చందా రు.750

తక్కువపడితే యిస్తానన్నది రు.250

రు.1000

చివర తెలిసిన వార్త ప్రకారం రు.30వేల వరకు కాగితంమీద పడ్డదనీ, ఇంకా రు.20వేలు సులభంగా లభ్యపడుతుందనీ తెలుస్తూంది.

సుబాసుకు హిట్లరిచ్చిన బిరుదు.

సుబాస్ చంద్రబోసుకు హిట్లర్ ''ఇండియా ఫ్యూరర్'' (జర్మనీ భాషలో నయకుడని అర్థం)అనే బిరుదం యిచ్చాడట.

''హిజ్ ఎక్సలెన్సీ'' బిరుదుతో విదేశాంగ రాయబారి హోదాగూడా సుబాస్ బాబుకు ఇవ్వబడిందట.

జర్మనీ ముఖ్యపట్టణమైన ''బెర్లిన్ ''లో సుబాస్ చంద్రబోసును విదేశ విలేఖరులకు ఎరుక పరచారట. సుబాస్‌బాబు నల్లటి యూనిఫారం ధరించాడట''.

కంట్రోలు

ప్రభుత్వ కంట్రోలు ఆర్డినెన్సు గత 22తేది నుండి అములులో పెట్టింది. ఆహారపదార్థాలు పండించువారిలో వకరొకరి మధ్యతప్ప, యితరులెవ్వరూ 20మణుగులకుపైన ప్రభుత్వంవారి లైసెన్సు లేనిదే కొనకూడదు, అమ్మగూడదు , నిల్వచేయకూడదు, అని శాసించారు.

వెంకటగిరి ఘోరాలు

కష్టారైతులస్థితి మరింత అధ్వాన్నంగా వుంది. వెర్రి నీళ్లన్నా పైరువేసుకునే అధికారం లేదు. తమిదనారుకు ఉత్తర్వుయిచ్చి సాగుకాలో య్యేటప్పుడు చెర్వుతూలాలు బిగించారు. ఎట్లా ఏడ్చేదిరా దేముడా!యి ఎస్టేటు చేతులో?

పచ్చి ఎరువుకు శిస్తా?

పేడూళ్ళో పిల్లి పెసర చల్లుకుంటే శిస్తు వార్డిజేశారు.

ప్రపంచంలో వి వింతలు -వినోదాలు చూడ వలెనన్నా , వి ఘోరాలు -అక్రమాలు చూడవలెనన్నా, వెంకటగిరి ఎస్టేట్లోనే చూడవచ్చు.

వెనుక యెరువుకోసరం వేసే పిల్లిపిసర పైరాలకు శిస్తు వార్డివేయడం లేదని హాకుంజేశారు.

ఇప్పుడో పేడూళ్ళో మాగాణిలో పిల్లిపిసర వేస్తే శిస్తువార్డివేసి దుంపదెంపుతున్నారు. గవర్నమెంటులో కూడ శిస్తు మాపీగానే వుంది. ఈ లాటి పైర్లకు

''అంధేరా దర్బార్-పిత్తల్ కాదరవాజా'' ఎవర్ని అడిగేది?ఎవరు జవాబు చెప్పేది ?

''పన్ను దండే కింకర్ల నడిగితే తన్నా వస్తారు''

-ఒక రైతు.

* * *

'వెక్కి వెక్కి ఏడ్చే వేడి బాష్పాలతో'

తిరికే లేని విశ్వ సంసార మందు
అలసి పోయితి వేమొ దేవాది దేవ
ఒకనిమేషమ్ము కన్ను మూయుదువుగాని
రమ్ము తెరచితి మా కుటీరమ్ము తలుపు

అని ఆసర్వేశ్వరుని పిలువగా, ఆ దేవాది దేవుడు కవిగారి కుటీరమునకు వచ్చినాడో లేదో తెలియదు గాని ఈ కవీశ్వరుడు మాత్రం ఆ దేవాది దేవుని చెంతకు శాశ్వతంగా వెళ్ళిపోయాడు. తెలుగు సాహితీ లోకానికి మిగిలిన కురువృద్ధులలో ఒకరైన శాస్త్రి గారు మనకు అందనంత దూరాలకు తరలివెళ్ళి పోయాడు. శాస్త్రి గారి మరణం తెలుగు సాహితీ ప్రపంచానికి తీరని లోటు. ఆ వార్త విని దిగ్భ్రాంతి చెంది అశ్రువుల విడువని ఆంధ్రుడుండడు. శాస్త్రి గారి కవితలు అంతగా సాహిత్యాభిమానుల హృదయాల్లో నిలిచి పొయ్యాయి. ఎందరో యువ కవులను తీర్చి దిద్దిన మహామనీషి ఆయన. వారి రచనలు సరళ శైలితో, జానుతెనుగు పదములతో నిండి మనసును ఆహ్లాదపరచి ఆయాభావ వీచికలలోకి మనలను తీసుక వెళతాయి.

దాదాపు 65 సంవత్సరాలనుండి కలంపూని సాహితీక్షేత్రాన్ని దున్నుతున్నట్టి మహాకవి ద్వారా ఎన్నో మధుర ఫలాలు మనకు అందడం నిజంగా తెలుగు సాహిత్య జనని యొక్క అదృష్టం. దాదాపు 30ఏళ్ళుగా అధ్యాపక వృత్తి నిర్వహించి ఎందరో యువ కవులను తయారు చేశారు. అనేక బిరుదులు, సన్మానాలు అందుకున్న కవీశ్వరుడు. 1982లో విజయవాడలో సువర్ణ ఘంట కంకణ కనకాభిషేకం పొందారు. వీరి అద్వైతమూర్తి, సౌంధ్యశ్రీ, పుష్పవిలాపం, కుంతీకుమారి, అంజలి మున్నగు రచనలు అమరగాయకుడు ఘంటసాల గళంతో గ్రామఫోన్ రికార్డులుగా విడుదల చెయ్యబడ్డాయి. మరణించే దానికి ముందు కూడ సాహితీ సమాలోచనల్లో పాల్గొన్న పండితుడు. కరుణశ్రీ కన్ను మూత వార్త ప్రతి ఆంధ్రుని హృదయాన్నీ కలచివేసింది.

''రత్న శిఖరిమీది రాయంచ యేగాదు
చెట్టు మీది పరిగ పిట్ట కూడ
వెక్కి వెక్కి యేడ్చె వేడి బాష్పాలతో
సాగిపోవు శాస్త్రి శవము గాంచి''

జనవాణి

ఆయన మాటల ద్వారా ఆయనకు సమర్పిస్తున్న బాష్పాంజలి.

ఐ.వి.రఘురామమూర్తి

నెల్లూరు

అధికారులూ నిందార్హులే!

గతవారం నెల్లూరు ముచ్చట్లు లో శివశక్తి టోపీలో ప్రజలచే తప్పుగా వర్ణించారు.

కానీ యథార్థం చెప్పాలంటే ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యమూ, అవినీతి ఇటువంటి మోసాలకు అండదండగా ఉంటున్నాయి. అన్ని విషయాలలో తామే ముందున్నామంటూ వచ్చే పోలీసు శాఖకూ, అమ్మకం పన్నుశాఖకూ ఈ మోసాలను పసిగట్టి అరికట్టడం చేతగావడం లేదా?

మన భాష కూడా సరిగ్గా తెలియనివారు ఎక్కడినుంచో వచ్చి ఇంతింత పెద్దమోసాలు చేసి అలాగ్గా తప్పించుక పోగలుగు తున్నారంటే దీంట్లో తిరకాసు అర్థం కావడంలేదా?

కొందరు బలవంతులైన స్థానికుల, పోలీసుల సహకారం లేకుండానే ఈ దోపిడి సాగిపోతున్నదా? ప్రజలను

కొరవ 8 పేజిలో

శ్రీ బి. స్వామిదాస్ బాలికల జూనియర్ కాలేజి

బాలాజీనగర్ : : నెల్లూరు

ప్రభుత్వముచే గుర్తించబడినది

గ్రూపులు: M.P.C., Bi.P.C., C.E.C., H.E.C.

తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలు కలవు

సీనియర్ ఇంటరు నందు కూడా అడ్మిషన్లు జరుగుచున్నవి.

అప్లికేషను ఫారములు ఆఫీసు నందు ఇవ్వబడుచున్నవి. బాలికలకు ప్రత్యేకంగా హాస్టలు వసతి, బస్సు సౌకర్యము కలదు.

కరెస్పాండెంట్

వ్యవసాయ రంగంలో విప్లవం- టిష్యూ కల్చర్!



అరటి చెట్టు టిష్యూ కల్చర్ క్రమం– గాజుసీసాలో వుంచిన పోషక పదార్థం పై ఎదుగుతున్న అరటికణజాలం; వేరు, ఆకు తొడిగిన కణాలు; ప్లాస్టిక్ తొట్టిలోకి మార్చబడిన మొక్క; చిన్న తొట్టిలో ఎదుగుతున్న పీలిక; ఇంకొంచెం పెద్ద తొట్టిలోకి మార్చబడిన పీలిక; పొలంలో నాటేందుకు సిద్ధంగా వున్న అరటిచెట్టు.

డాక్టర్ సిదారెడ్డి ఈశ్వరరెడ్డి

వ్యవసాయశాస్త్రంలోని నూతన పరిశోధనలవల్ల, వ్యవసాయంలో మంచి గమనం, వైవిధ్యత పోయి అభివృద్ధి వేగం పుంజుకుంది. అటు వంటి ముఖ్య ప్రయోగాల్లో ఒకటి "టిష్యూకల్చర్"

మొక్కలను వ్యాప్తి చెయ్యడానికి మనకు అందుబాటులో ఉంటే పద్ధతులు -విత్తనాలను చల్లడం, అంటుకట్టడం. ఈ రెండింటికి భిన్నంగా ప్రయోగశాలలో మొక్కలను ఉత్పత్తి చెయ్యడమే టిష్యూకల్చర్. టిష్యూకల్చర్ అనేది బయోటెక్నాలజీలో ఒక భాగం. టీవ పాంతికి పద్ధతుల ద్వారా ఎక్కువ దిగుబడినిచ్చే మొక్కలను పెంచవచ్చు.

అంతేగాక ఈ పద్ధతివల్ల మొక్కల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించ వచ్చు.

మొక్కలో ఎన్నో కోట్ల కణాలుంటాయి. ఏదో ఒక భాగం, అంటే వేరుకొన గాని, కాండం కొసగాని, కాండం మధ్యభాగం కాని, ఆకు శిఖరాగ్రం నుంచిగాని ఎన్నుకొని, రసాయనిక పదార్థాలు, హార్మోనులు, పోషక పదార్థాలున్న గాజు సీసాలలో, ఈ కణాలను పెట్టి శీతలీకరణ చేయబడ్డ (ఎ.సి.)గదుల్లో, ప్రత్యేక వెలుతురులో ఉంచుతారు.

అప్పుడు ఒక్కో కణంనుంచి విభజన జరిగి ముమ్మార్లుగా తల్లి మొక్కను పోలిన మొక్క ఉత్పత్తి అవుతుంది. ఈ మొక్కలను చిన్న ప్లాస్టిక్ తొట్లలో పెట్టి గ్రీన్ హౌస్‌లో ఉంచుతారు. ఈ విధంగా 3-4వారాల పాటు మొక్కలు బయట వాతావరణానికి అలవాటు పడిన తరువాత రైతులకు పంపిణీ చేయవచ్చు.

విత్తనం నాటడం వల్ల వచ్చే మొక్కలు తల్లి మొక్కలను పోలి ఉండవు. అందువల్ల అంటుకట్టే పద్ధతిని మనం పాటిస్తున్నాం. ఐతే దీనివల్ల ఎక్కువ సంఖ్యలో మొక్కలను తయారు చేసుకోవడం కష్టం. టిష్యూకల్చరు వల్ల తల్లి మొక్కలను పోలిన లక్షలాది మొక్కలను . తల్లి మొక్కలోని ఒక కణం నుంచే సృష్టించవచ్చు. ప్రతి కణంలోని జన్యుపదార్థం ఒకే విధంగా ఉండడం వల్ల టిష్యూ కల్చరు మొక్కలు మమ్మార్లుగా తల్లి మొక్కను పోలి ఉంటాయి. అన్నీ ఒకేసారి కాపుకొస్తాయి.

ఉదాహరణకు, ఒక కణజాలం నుంచి సంవత్సరంలో 10-15లక్షల అరటి మొక్కలను టిష్యూకల్చర్ ద్వారా ప్రయోగశాలలో ఉత్పత్తి చేయవచ్చు. ఎన్నుకొన్న కణం, జబ్బులేని మంచి

కొరవ 12 పేజీలో



జెర్‌బెరా పూలమొక్క టిష్యూ కల్చర్ క్రమం

10 శాతం రోగులకు అపోలో ఉచిత వైద్యం చేస్తుందట!

నెల్లూరు రోటరీ క్లబ్ అపోలో ఆస్పత్రుల సంయుక్త ఆధ్వర్యంలో 20 తేది సంతపేట, సెయింట్ జాన్స్, హై స్కూలులో ఉచిత నైద్యశిబిరం జరిగింది. కళ్యాణి ఫిలింప్ సంస్థల సద్యాధికారి శ్రీ పివి ప్రసన్న కుమార రెడ్డి శిబిరం ప్రారంభించారు. డాయింట్ కలెక్టర్ శ్రీ ఎం. పాండురావు ముఖ్య అతిథ్యం నెరపారు. రోటరీ అధ్యక్షుడు కొండా బలరామరెడ్డి తమ సేవా కార్యక్రమాలు వివరించారు. అపోలో ఆస్పత్రి మెడికల్

సింహపురి

డైరక్టర్ డాక్టర్ ఎన్. చంద్రశేఖర రెడ్డి అపోలో ఆస్పత్రి ధనికులకే పరిమితమన్నది కేవలం అపోహ మాత్రమేనని, తమ దగ్గరకు వచ్చే రోగులలో 10 శాతం మందికి ఉచిత వైద్య సహాయ మందిస్తామని చెప్పారు. శిబిరంలో వెయ్యిమంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులిచ్చారు.

అపోలోకు చెందిన డాక్టర్లు శివకుమార్, కె. రాజా రామమోహన రెడ్డి, డి. శ్రీధర రెడ్డి, టి. నర్సిరెడ్డి, కె.వి. రంగారావు, జి. వరప్రసాద్, లలితేశ్వరి శిబిరంలో పాల్గొన్నారు.

లైబ్రరీ ఛైర్మెన్‌కు ఉద్యోగుల థ్యాంక్స్

మండల కేంద్రాలలోని లైబ్రరీలలో పనిచేస్తున్న లైబ్రరీయన్లు, ఇతర సిబ్బందిని రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించేందుకు నిర్ణయం తీసుకున్న నె.జి. గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీ బద్దెపూడి వేణుగోపాలరెడ్డికి ఉద్యోగులం దరూ థ్యాంక్స్ చెప్పున్నారు. సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు వారొక తీర్మానం చేశారు. సంఘం రాష్ట్ర కార్యాలు ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన కోట లైబ్రేరియన్

కొరవ 10 పేజీలో



సణుగుడు

ఆర్‌టిసి సిబ్బంది చేసే తప్పులు ఎవరూ అడగడానికి లేదా?

ఆర్‌టిసి సమస్యపై జరుగుతున్న ఉద్యమం, రాజకీయ నాయకుల ప్రకటనలు, పోలీసులపై వర్య కోడుతూ చేస్తున్న ధర్నాలు, జరుపుతున్న చర్చలు, వాటిపై దినపత్రికలలో వస్తున్న వార్తలు, పంచరంగుల చిత్రాలు వగైరాలన్నీ ఏక పక్షంగా వున్నాయా అన్పిస్తుంది. ఎవరు చెప్పినా ఆర్‌టిసి ఉద్యోగుల గురించి! పోలీసు వారం విన్పించిన వాదేలేదు. ఏ విలేఖరి అయినా కనీసం అడిగాడా అన్నది సందేహమే! ఈ వారం రోజుల ఉద్యమం పై పత్రికలలో వార్తలు చదివే వారికి ఆర్‌టిసి వారు సాధువుల వలె, పోలీసులు రాక్షసుల మాదిరి కన్పిస్తున్నారు. నాణేనికి ఒక వైపు మాత్రమే చూస్తే ఎప్పుడైనా అంతే!

శవంపై రాబందుల దందులాగా ఈ సమస్య పై వాలిపోయిన రకరకాల రాజకీయ వాదులు పోలీసుల అకృత్యాలపై ఆగం చేసే ముందు ఒక్క క్షణమైనా ఈ సమస్యకు మూలకారణం ఏమిటని ఆలోచించారా? తగువు ఎక్కడ మొదలైంది, ఎందుకు మొదలైంది పరిశీలించారా? తెలుకు విషం లాగా పోలీసుకు నిలువెల్లా పాగరనేది వాస్తవం. అందులో రెండు అభిప్రాయాలకు తావులేదు. అయితే ఆర్‌టిసి వారు బుద్ధిమంతులా?

బస్ రోడ్డుకు అడ్డంగా పెరిగే, అడగరుం తప్పా? ఆర్‌టిసి వ్యాపై, నడిరోడ్డే బస్సు పెట్టి ట్రాఫిక్‌కు అంత రాయం కలించవచ్చా ? ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌కు అది ప్రశ్నించే హక్కులేదా? ఒక బాధ్యత కల్గిన అధికారి తనకొక ప్రశ్న వేసినపుడు సమాధానం చెప్పడం తైవరు బాధ్యత కాదా? ఒక వేళ ఆ పోలీసధికారి దురుసుగా ప్రవర్తించాడే అనుకుందాం – అందుకు సమాధానం పడిరోడ్డే బస్సులు నిలబెట్టడమా ? ఒక పోలీసుకు, తైవరుకు ఘర్షణ జరిగితే ప్రజల నెందుకు ఇబ్బంది పెట్టాలి? నిరసన తెలుపదలిస్తే సమ్మె చేయవచ్చు. ఉద్యమం నడపవచ్చు. ఊరేగింపు చేయవచ్చు. ధర్నాలు

డోలేంద్ర

నిర్వహించవచ్చు; కాని నడిరోడ్డే బస్సులు పెట్టి జన జీవితాన్ని స్తంభింపజేయడం దుష్టసాంప్రదాయం కాదా? అనలు ఆర్‌టిసి బస్సులను తమ ఇష్టం వచ్చినట్లు తీసుకొచ్చి రోడ్డే పారేయడానికి సిబ్బంది ఎవరు? అవి వారి స్వంతమా? బస్సాంయ నుంచే, గ్యారేజి నుంచే బస్సులు తీసుక వెళ్లడానికి సిబ్బందికి అధికారం వుందా? వారికి ఆ అధికారం ఎవరిచ్చారు? సంస్థ అధినేతలు దాన్ని ఎట్లా అనుమతిస్తున్నారు?

పోలీసుల దుందుడుకు తనాన్ని నిరసిస్తున్న ఆర్‌టిసి సిబ్బంది, ఎప్పుడైనా తమ బస్‌లో ఎక్కి ప్రయాణికుల పట్ల తాము ఎట్లా ప్రవర్తిస్తున్నది ఆలోచి

కొరవ 12 పేజీలో



జిల్లావార్తలు

పల్లెలు భయంతో వణికి పోతున్నాయి !

పల్లెల్లో దొంగల భయంతో ప్రజలు వణికి పోతున్నారు. దొంగతనాలు కొత్తగాదు; ఎప్పుడూ జరుగుతుంటాయి. కాని ఇప్పుడు అంతగా భయభ్రాంతులు కావడానికి కారణం - సొత్తు దోచుకొని పోవడం కాదు, ప్రతిఘటించిన వారిని హతమార్చడం కాదు, ఇంట్లోని స్త్రీలను మానభంగం చేస్తున్నారని వ్యాపించిన వదంతి ప్రజలను గాభరా పెట్టేస్తున్నది.

జరిగినవి కొన్ని! అయితే, పుకార్లు కొన్ని. దీనితో ప్రజలకు రాత్రి పూట నిద్ర కరవవుతున్న దంటున్నారు. ఈ మధ్య కోవూరు మండలం వెగ్లే పాళెంలో ఒక రైతు కుప్పనూర్పిడికి కూలీలను తీసుకొని పొలం పోయాడట. ఇంట్లో ఆడవాళ్లు మాత్రం వుండినారట. ఆ రైతు పోవడం గమనించిన కొందరు వచ్చి తలుపు తట్టారట; పరిచితులైనట్లు ఆ రైతు పేరు తోనే పిల్చారట. ఆ రైతు భార్య కాబోలు తలుపు తీసిందట; ఒంటి మీద చేయవేసే సరికే ఆమె స్పృహ కోల్పోయిందట. మరో యువతి కూడా వుండిందట. తర్వాత ఏమి జరిగిందీ తెలియలేదు. దోపిడికి వచ్చారో, మరెందుకైనా వచ్చారో తెలియదు. చిన్నచెరుకూరులో దొంగలు ఒకరింటిలో దూరేసరికి ఆ ఇల్లాలు ఇంట్లో వున్న పన్నెండు వేల రూపాయలు వారి చేతిలో పెట్టించుకున్నారు. మొన్నటి రోజు రాత్రి నెల్లూరు మండలం వావిలేటిపాడుకు ఎవరో కార్లో వచ్చారట; వాళ్లు దొంగలని భయపడి అక్కడి గిరిజన కాలనీ వాసులందరూ జాగారం చేశారట. వీటి వివరాలు, ధృవీకరణాలు లభ్యం కాలేదు. వదంతులు మాత్రం తీవ్రంగా వ్యాపించిపోతున్నాయి.

దోపిడీల కంటే మానభంగ వదంతులే ఎక్కువ భయ పెడుతున్నాయి !

ప్రజాసేవ చేసే ఏ నాయకులకు, ముఖ్యంగా ఎక్కడ గొడవ వుంటే అక్కడికి వచ్చి వాలి పెట్రోలు పోసి మంటపెట్టే కాంగ్రెసేతర ప్రతిపక్షనాయకులకు, అందులోనూ నిజనిర్ధారణ అని, అదని ఇదని బయలు దేరే నాయకులకు ఇటువంటివి పట్టవు. పోలీసు వీటిని అదుపులో పెట్టగలిగిన స్థితిలో లేదు. ఇక రక్షణ ఎక్కడ? ఎవరి దిక్కు?

బండగాని పల్లె సర్పంచ్ పై చర్య లేదా?

ఉదయగిరి మండలం బండగాని పల్లె పంచాయితీ సర్పంచ్ జవహర్ రోజ్‌గార్ యోజన పథకం నిధులను దుర్వినియోగం చేసినా అధికారులు తగిన చర్య తీసుకోవడం లేదని ఆ గ్రామ పంచాయితీ సభ్యుడు శ్రీ ఎ. వెంకట సుబ్బారెడ్డి వ్రాస్తున్నారు.

ఈ ఆరోపణపై 1990 ఫిబ్రవరిలోనే విచారణ జరిగిందట. తగిన చర్య తీసుకున్నట్లు లేదు. తిరిగి మొన్న ఫిబ్రవరిలో, రెండు సంవత్సరాల తర్వాత పునర్విచారణ జరిగింది. ఆరోపణలన్నీ నిజమని తేలాయట. కాని చర్యలేదు. దీనిపై జిల్లా పంచాయితీ ఆఫీసరు కావలి డివిజనల్ ఆఫీసర్‌కు ఒక మెమో పంపారు - వెంటనే గ్రామం వెళ్లి తగిన దర్యాప్తు జరపమని. అదీ చెత్త బుట్ట పాలైంది. స్థానికాధికారులు సర్పంచ్‌ను కాపాడడానికి ప్రయత్నిస్తున్నారని వెంకట సుబ్బారెడ్డి ఆరోపణ. డిడిపి గారు ఈ విషయం స్వయంగా పరిశీలించ కూడదా?

కందలపాడు కష్టాలు తీరవా?

వెంకటాచలం మండలం కందలపాడు గ్రామం కష్టాలు ఎప్పటికీ తీరేటట్లు కన్పించడం లేదని శ్రీ [illegible]పల్లి

[illegible] 7 [illegible]



రోటరీ, అపోలోల సంయుక్త శిబిరాన్ని ప్రారంభిస్తున్న కళ్యాణి ఫిలింస్ ప్రసన్న కుమార్ రెడ్డి. క్లబ్ అధ్యక్షుడు కె. బలరామ రెడ్డి

ఆర్టీసి సమ్మెతో జనం అల్లాడి పోయారు !

ఆర్టీసి సమ్మె ఫలితంగా జిల్లాలో వారం రోజుల పాటు ప్రజలు పడిన బాధలు అన్నిన్ని కావు. జాతీయకరణ పుణ్యమా అని 90 శాతం గ్రామాలకు ఆర్టీసి బస్సులే దిక్కు. ఉన్నట్లుండి అవి ఆగిపోతే ప్రజలేమి కావాలి? పల్లెల నుంచి టౌన్‌లకు నిత్యం ప్రయాణం చేసే ఉద్యోగులు, విద్యార్థులు, చిన్న చిన్న వ్యాపారులు అల్లాడి పోయారు. నిమ్మకాయలు, మామిడి కాయలు, కూరగాయలు, పండిన టౌన్‌కు రవాణా చేసేవారు సర్వం పోగొట్టుకున్నారు.

ప్రైవేట్ బస్‌లవారి పంట పండిరు. ఈ వారం రోజులూ వారు చెప్పిందే టికెట్ ధర. బస్సుల్లో వేరుసెనక్కాయలు కూరినట్లు జనాన్ని తొక్కారు. లోపల ఎంతమందో, టాప్‌న కూడా అంతే సంఖ్యలో ప్రయాణీకులు. కుక్కల బండ్లను తలపింప జేసే ట్రాన్స్‌పోర్టు వాహనాలలోనూ ఎక్కి తిరగవలసి వచ్చింది. లోపల గాలి వెలుతురు లేక ఉడికి పోయారు. ట్రాక్టర్లు, లారీలలోనూ తిరిగారు. ఆస్పత్రులకు వెళ్లవలసిన రోగుల పరిస్థితి అయితే మరీ దయనీయం. స్కూళ్ళు, కాలేజీలకు వెళ్లే ఆడపిల్లలు ఇళ్లలోనే కాలక్షేపం చేశారు. పరీక్షల సీజను, పెళ్లిళ్ల సీజను కాదు కాబట్టి సరిపోయింది. లేకుంటే ఇంకా అవస్థపడాల్సి వచ్చేది.

ఫోన్స్ : 26046, 23781

రావూస్

రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

ని.ఆర్. [illegible] దురుగా, చాకలివీధి, నెల్లూరు-1

గత 9 సంవత్సరాలుగా అత్యుత్తమ ఫలితాలందిస్తున్న విద్యాసంస్థ

సీనియర్ ఇంటర్ M.P.&Bi.P(T.M.&E.M.) అడ్మిషన్లు జరుగుచున్నవి. మూడవ బ్యాచ్ జూన్ 25 నుండి ప్రారంభము.

జూనియర్ ఇంటర్ M.P.&Bi.P.(E.M.&T.M.) అడ్మిషన్లు జరుగుచున్నవి. రెండవ బ్యాచ్-జులై-1 నుండి ప్రారంభం.

గత సంవత్సరాల వలెనే ప్రతి సబ్జెక్టులోనూ కనీసం 25 యూనిట్ పరీక్షలు నిర్వహించబడును. సీనియర్ ఇంటర్ సిలబస్ సెప్టెంబర్ అఖరుకు పూర్తిచేసి అక్టోబరు నుండి EAMCET కోచింగ్ ఇవ్వబడును.

NOTE

ముందుగానే అడ్మిషన్ తీసికొని స్టడీ మెటీరియల్ పొందవచ్చును

స్థాపితం : 1983 ఫోన్స్ : 26046, 23781

రావూస్

కోచింగ్ సెంటర్

G N T రోడ్డు, బుజబుజ నెల్లూరు చెముడుగుంట క్రాస్ బాలాజీ స్టీల్స్ సమీపం
ఆఫీసు : రావూస్ కోచింగ్ సెంటర్, చాకలివీధి, నెల్లూరు

జూనియర్ ఇంటర్ M.P.C.&Bi.P.C. (T.M.&E.M.)

అడ్మిషన్లు జరుగుచున్నవి.

క్లాసులు జులై 2నుండి ప్రారంభం

ఫీజు: రూ12000/- మెరిట్ విద్యార్థులకు S.S.C. మార్కులను బట్టి రూ.2000/- వరకు ఫీజులో రాయితీ కలదు.

డే-స్కాలర్స్ కు ప్రవేశం కలదు

ఫీజు: రూ4000/- మాత్రమే

బస్సు సౌకర్యం కలదు.

☞ సీనియర్ ఇంటర్ 2వ బ్యాచ్ జులై-1 నుండి ప్రారంభం

☞ ఇతర కాలేజీలలో జూనియర్ ఇంటర్ చదివి సీనియర్ ఇంటర్ మా కాలేజీలో చేరుటకు ప్రవేశం కలదు.

నెల్లూరు నుడుబ్బుట్లు

విలేకరి

ముఖ్యమంత్రికి దిసిని థ్యాంక్స్

అవిడు, పాలిసు విభాగం పరిష్కారానికి ఎరవ తీసుకొని, వ్యాయవిధానంలు ఆధికారిక ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధన రెడ్డికి రసిని అధ్యక్షుకు శ్రీ జనం సంజీవ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. ఇరవు వర్గాల మధ్య పెట్టి పట్టి ప్రతిష్టంగా నెలకొని వున్న సమయంలో ముఖ్యమంత్రి నిర్ణయం పరిస్థితిని ఇవసంమంచజేసిందని సంజీవరెడ్డి గారు అన్నారు.

ఈ సమస్య పరిష్కారంలో సహకరించిన కలెక్టరు, డిఐజి, వివిధ స్టేట్ యూనియన్ నాయకులకు రిసిని తరపున కృతజ్ఞతలు చెప్పారు సంజీవ రెడ్డి గారు.

- జానకిరాం

గనుల మంత్రి శ్రీ జానకిరాం 22 తేది నెల్లూరు వచ్చారు. మామూలుగా, ఆరయగిరిలోని కార్యక్రమాలు. ఈ రోజు హైరరాబాదు వెళ్తారు.

కరెంట్ శాపం

ఎవరు పెట్టిన శాపమో, ఏ జన్మలో చేసిన పాపమో కరెంట్ కోత మనిషిని ఎప్పుడు కర్ర ఉపయోగించే స్థితికి తీసుకువస్తుందో ఇలలోనే నరకం చూపుతున్నది; జీవితం పైకి వెళ్ళ పడ్డప్పుడు కొంచెం ఓపెక్కిన వాళ్ళెవరో కాని వాళ్ళని నమ్మి మోసం లేక వచ్చి కొరత పడుతూనే వున్నారు. కరెంటుకేది లేకుండా పోయినా, దానికి అలవాటు పడి వుంటే వాళ్లం కాదు కదా! ఆ అలవాటే లేకుండా ఈ బాధలుండేవి కావుకదా!

రెండు రోజుల నుంచి కరెంట్ ఎప్పుడెప్పుడు వచ్చిందో లెక్కపెట్టుకోవలసిన స్థితి. పట్టుమని పది నిమిషాలు నిలకడగా వుండదం లేదు. ఎప్పుడు పోతుందో తెలియదు, ఎప్పుడు వస్తుందో తెలియదు; ఎంత సేపు వుంటుందనేది తెలియదం లేదు చెప్పరాని బారగా వుంది. విద్యుత్ శాఖకు పాపుల పట్ల ఎప్పటి కోపమో, ఈ రూపంలో తీర్చుకుంటున్నారు.

కరెంట్ లేదు నిజమే; వానలు పడి రిజర్వాయర్లు నిండే వరకు కొరత తప్పని మాట నిజమే. కాని తీసివేయడానికి, ఇవ్వడానికి ఒక పేరాపాట అవసరం లేదా? ఒక పద్ధతి, పాడు పని లేదా? ప్రజలను ఎందుకింత చిత్రహింస పెడుతున్నారు? దిన్ని సరిదిద్దే వారెవరూ లేరా?

NBKR
SCIENCE AND ARTS COLLEGE
Vidyanagar(Vakadu), NELLORE DT.
Department of Education (BEd)
Wanted Lecturers in the following subjects.
(1) English (2) Mathematics
(3) Physical Sciences (4) Biological Sciences
(5) Education
The eligible candidates are requested to apply to the under mentioned on or before 10-7-'92.
Qualifications: P.G. Degree in the concerned subject with 55% of Marks and M.Ed with 55% of Marks.
Vidyanagar
26 6 92
N. PADMANABHA REDDY
Correspondent

మెడికల్ కాలేజికి స్థలం ఎంపిక కాలేదు!

నెల్లూరులో ఒక ప్రయివేట్ ట్రస్టీ తరపున నెలకొల్పబోతున్న మెడికల్ కాలేజి ఇంకా స్థల నిర్ణయం కాలేదు. రాష్ట్ర మెడికల్ డైరక్టరు, విద్యాశాఖ డైరక్టరు, ఫస్ట్ మెడికల్ కన్సిల్ సభ్యులు వచ్చి రెండు స్థలాలు చూసి వెళ్లారు. బహుశా జూలై మొదటి వారంలో ఏ విషయమూ తెలవవచ్చు.

మెడికల్ కాలేజి విద్యానగర్‌లో నెలకొల్పబోతున్నారన్నది వరంతి మాత్రమే. అది నెల్లూరు పరిసరాలలోని రాబోతున్నది.

ఫిషరీస్ కాలేజి

నెల్లూరు ఫిషరీస్ కాలేజి ఈ సంవత్సరమే ప్రారంభమవుతుంది. ఎంసెట్ పరీక్ష ఫలితాలొచ్చిన తర్వాత, శాఖ వారంగా అభ్యర్థుల సెలక్షన్‌కు జరగవలసిన తతంగమంతా జరిగి, సెలక్షన్ పూర్తయి, సెప్టెంబరు కల్లా క్లాసులు ప్రారంభం కావచ్చు. మొదట ఈ కాలేజిలో ఇరవై మంది విద్యార్థులే చెర్చుకోబడతారని కున్నాము; కాని విద్యార్థుల సంఖ్యను 44 కు పెంచినట్లు తెలుస్తుంది.

కాలేజి (ప్రిన్సిపల్‌గా కాకినాడ ఫిషరీస్ రిసెర్చి స్టేషన్ నుంది శ్రీ ఎం. బాబూరావు నియమింపబడ్డారు; వారు త్వరలో వచ్చి చార్జి తీసి కొంటారు. కాలేజి వారి పరిశోధన స్థానంలోని పాత భవనాల్లో జరుగుతుంది. మత్తుకూరులో భవనాల నిర్మాణం పూర్తి అయిన తర్వాత అక్కడకు మారుతుంది.

ఫిషరీస్ కాలేజి ఆంధ్రప్రదేశ్‌లో మొదటిది; దక్షిణ భారతంలో రెండవది. జనార్ధన రెడ్డి ముఖ్యమంత్రిత్వం వల్ల కలిగిన సద్ఫలమిది.

ఇక్కడ ఇంటర్వ్యూలు— అక్కడ సిఫారసులు

గజ్జెల మల్లారెడ్డి, ప్రభుత్వ పరంగా జరిగే ఇంటర్వ్యూల ప్రహసనాన్ని "ఇంటర్వ్యూహం" అంటూ ఒక సీమంలో అత్యద్భుతంగా చిత్రించారు. ఇప్పుడు వ్రాసింది కాదిది; ఏ ఇరవై పైళ్లకు ముందో వ్రాసింది. మల్లారెడ్డి గారు ఈ కథ కల్పించి ఇప్పుడు పడితే, ఆ వాతలు ఇప్పుడు పాగిస్తే, ఈవారు హృదయ విదారకరంగా, పరమ భయంకరంగా వున్న పరిస్థితులను ఇంకెంత కోరుగా, ఘాటుగా, తలలు పంచుకునే విధంగా వ్రాయగలడో వూహించవచ్చు.

మొన్న 23, 24 తేదులలో గుంటూరు పెదకాకాని ప్రభుత్వ మహిళా కళాశాల అధ్యాపక పోస్టుకు ఇంటర్వ్యూలు జరిగాయి. మహిళా కళాశాల కాబట్టి ఛైర్మన్ గారు, ఇద్దరు మహిళా సభ్యురాళ్లను నియమించారు. ఈ ఇంటర్వ్యూలకు ఇద్దరికి ఫోన్ వచ్చింది. ఒకరు ఎమ్మెల్యే గారి సతీమణి. మరొకరు ఎమ్మెల్యే గారి సోదరి. ఇంటర్వ్యూలు జరిగాయి. ఎమ్మెల్యే గారి సతీమణి, ఎమ్మెల్యే గారి సోదరి ఎంపిక కాలేదు

ఆర్బిసి

(మొదటిపేజీతర్వాత)

...యిన తనానికి బయలుదేరాయి.

తల్లి నరికి ఉన్నికత ... ఉదయం 9 ... ప్రాంతంలో ఆటివనల్ ఎసి ... క్రీనాల ... వర్షంలోనూ బస్సులకు ... కిలోమీటర్ గడిలో చాల ... పెంచుతూ ... లోపల ... ఆయన్ను చుట్టుముట్టారు. వివరాలకి పోలీసు ... ధాటికి నిందించారు. ప్రక్కన వుంటి ... తిట్ల ... ఇతర పోలీసులకు ... దొరికి పోయారని చెప్పింది. వాస్తవిక తిరుపతాన్నా ఎవ్వరూ ... కాల్చి పారిగా ... బాంబు ప్రేక్షకులు. అది విరంగనే ... ఎ ... వర్షి. ఎందుకు ... కొనుగోలు ... వర్షణ లేమ ... చెప్పింది ... సంఘటనలు పెట్టరం మొదలు ... ఎప్పుడే ... రంగా ఎవరో ... కాల్పులు ప్రారంభించారు. ... తొర్లి తూటా ... తగిలి ... హోటల్ ముందు ... పడిపోయారు. ... చుట్టూ ... ఎత్తుకొని ... నుంచి తరిమారు. తూర్పు ... వరకు ... వరుగెత్తినట్లు ... వెంబడించారు. ... ఎక్కడా ... ఆగలేదు. ... ఆగకుండా ... ఆగలేదు. ... ఆగలేదు. ... ఆగలేదు.

శివారెడ్డి పద్యాలు

డాక్టర్ రఘురామి రెడ్డి

అగిహాయ్మి గుండె అవోజకారోకి
అరక్షణంలో పోయి అంతరించి
తరలిపోయె దివికిలాను రఘురాంరెడ్డి
ముందు వెనుకలేదు మృత్యువునకు!

మంత్రులెంతమంది మణు
మాయమైయ్యేరు
రాజాలెందరెంద్రు రాలి పోయిరి
ఎంతవోరు గూడ ఏనాడోవోనాడు
భయదమృత్యువాత పడక పోరు!

కవిత

కవితయెట్టిదైన కవియెట్టివాడైన
మిన్నుకెక్కు విజ్ఞాలున్నచోట!
కవితయెట్టిదైన కవియెట్టివాడైన
మన్నుకెక్కు అజ్ఞాలున్నచోట!

కవిత లంచె వాలు కల్లద్దుకొనెవారు
సత్కరించెవాళ్ళు శాల్వలిచ్చి
ఆదరించె వాళ్లు ఆరోజాలికరావు
ప్రజలు వేరు నాదు ప్రభువులేరు!

సినిమతారవైతె చేతినిండా డబ్బు
వంటినిండ నగలు వైపు దప్పి
కవిగబుడితె అష్టకష్టాలు నష్టాలు
ప్రతిది కొంత శ్రమము పడినాలి!

జంధ్యాల పాపయ్య శాస్త్రి

కదలిపోయెదివికి కవిసార్వభౌముండు
పాపయ్యశాస్త్రి. తెలుగుపాఠకులకు
ఇంతో ఇంతో లోటు యీ
లాంటికవులెంద
రెంద్రో లేరు వున్నవేల కొక్కరే!

ఇండియాలో కవిగా యిక బుట్టరారాద.
సినితారనైయ్యియేను బుట్టి
ఆటపాటలందు అందర్ని మెప్పిస్త
మంత్రిపుంగవులచె మన్ననలంత!

డాక్టరు శివప్రతాప్‌రెడ్డి

కట్నమివ్వ బోతే కాదు పొమ్మంటాడు
కాలకూట విషము కవులసొత్తు
డబ్బు బుచ్చుకోని డాక్టర్లు యెవరండి
యీ దినాల్లో శివప్రతాప్ రెడ్డి!

రచ్చలు రాపిల్లు

నిన్నమొన్న గూడ నెల్లూర్లో యెలపాన
రచ్చరాపిడీలు రామరామ!
కాకిబుట్ట తప్పు లేకుండె బస్ తప్పు
తెలుసుకోని మీకు తెలియజేస్తా

నెల్లూరు జిల్లా సహకార పాల ఉత్పత్తి దారుల సమితి , నెల్లూరు.

టెండరు నోటీసు నెం. :622/ఎ2/92 తేది:20-6-92.

టెండరు నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా నెల్లూరు డైరీ నందు ఉత్పత్తి అయిన 50శాతము క్రీమును కొనుగోలు నిమిత్తము సీలు వేసిన టెండర్లను కిలోరేటు చొప్పున కోరబడుచున్నది.

నిబంధనలు

1.టెండరు పెద్యూలు ధర రూ21-50లు జనరల్ మేనేజరు కార్యాలయమునందు నగదు చెల్లించి 1-7-92వ తేది మధ్యాహ్నం 1-00గం వరకు టెండరు పెద్యూలు పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్లు తే. 1-7-92ది మధ్యాహ్నము 3-00గంటల వరకు జనరల్ మేనేజరు వారి కార్యాలయమునందు స్వీకరించబడును. అదే రోజు సాయంత్రము 4-00గంటలకు తెరువబడును.

2.టెండరులో పాల్గొనదలచిన వారు ధరావత్తు సొమ్ముగా రూ.1,00,000/-(అక్షరములా లక్షరూపాయలు మాత్రమే) డిమాండు డ్రాఫ్టు, నెల్లూరుజిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సమితి, నెల్లూరు వారి పేరిట తీసుకొని టెండరుకు జతపరచవలయును.

3.నెల్లూరు డైరీలో ఉత్పత్తి అయిన క్రీమును ఏ రోజుకారోజు తీసుకొనిపోవలయును.

4.టెండరు దారుడు కొనుగోలు రేటు ప్రకారము సరుకు మొత్తమునకు సైకము ముందుగా చెల్లించి సరుకు వెంటనే తీసుకొని పోవలయును. క్రీము ఎప్పటికప్పుడు వారి స్వంత పాత్రలలో తీసుకొని వెళ్ళవలయును. అటుల తీసుకొని వెళ్ళక పోయిన ఎడల వారికి నోటీసు ఇవ్వకుండానే కంట్రాక్టు రద్దుచేయబడును. మరియు వారి యొక్క ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించబడదు.

5.50శాతముపైబడిన క్రీమునకు టెండరులో కోట్‌చేసిన రేటుపై నిష్పత్తి ప్రకారము ప్రతి ఒక శాతమునకు అదనముగా చెల్లించవలయును.

6.టెండరుపై తుది నిర్ణయము జనరల్ మేనేజరు, నెల్లూరు జిల్లా సహకార పాల ఉత్పత్తి దారుల సమితి, నెల్లూరు వారిదే.

7.టెండరు కాల పరిమితి తేది 31-10-92 వరకు

8.టెండర్లు ఏ కారణము లేకుండగనే నిరాకరించుటకు గడువు పొడిగించుటకు జనరల్ మేనేజరుగారికి సర్వహక్కులు గలవు.

9.టెండరు వచ్చిన వారు వారి స్వంత పాత్రలో గాని లేక వారి ట్యాంకులలోగాని క్రీమును తీసుకొని పోవలయును.

10.ఈ ఒప్పందమును 15రోజుల ముందుగా నోటీసుతో రద్దు చేసుకొనుటకు ఇరు వర్గములకు అధికారము కలదు.

జనరల్ మేనేజరు

నెల్లూరు జిల్లా పాలవుత్పత్తి
దారుల సహకార సమితి, నెల్లూరు

గ్రంథసమీక్ష

శ్రీ గోదా సహస్ర కమలమాలికా

(రచయిత: శ్రీ మాన్ కె. ఎస్ రామానుజాచార్యులు; 50 పేజీలు; ప్రతులకు రచయిత, వానమామలై మఠం, మూలపేట, నెల్లూరు - 524 003).

గోదా సహస్ర మాలిక అనే ఈ గ్రంథాన్ని వ్రాసిన వారు నెల్లూరు వేద సంస్కృత కళాశాల రిటైర్డు ప్రిన్సిపల్ శ్రీ కె.ఎస్. రామానుజాచార్యులవారు. ఈ గ్రంథం గోదా సుప్రభాతంతో ప్రారంభమైంది 404 కమలమాలికా శ్లోకాలతో 1000 నామాలు కూర్చబడ్డాయి. గోదాదేవి వైష్ణవ సంప్రదాయంలో ప్రముఖ స్థానమాక్రమించింది. ద్రావిడ దేశంలో నారాయణతత్త్వాన్ని ప్రతి పాదించడానికి కుల వివక్ష లేకుండ ఆళ్వారులు జన్మించారు. వీరు వైష్ణవ ధర్మ ప్రచారకులుగా ప్రసిద్ధి చెందారు. కులమత భేదం లేకుండ అందరికీ భగవత్ సాక్షాత్కారాన్ని అందజేయడమే వీరి లక్ష్యం. 12మంది ఆళ్వారులలో గోదాదేవి ఒకరు. ఆళ్వారులకు ఆమె ఏకైక జ్ఞాన సంతానం.

క్రీ.శ. 725 సంవత్సరంలో మదురకు 50 మైళ్ళ దూరంలోని విల్లిపుత్తూరులో విష్ణుచిత్తుడనే భక్తునికి తులసీవనంలో జన్మించినది. ఈ అపరంజి బొమ్మ భగవంతుని హృదయనుండి మెల్కొల్పి కర్తవ్యాన్ని తెల్పిన ఆధ్యాపికగోద.

ఇక ఆచార్యులవారు తమ గ్రంథంలో గోదా వైభవం, కృష్ణవైభవం దివ్యభక్తి త్రివేణిలా పెనవేశారు. గోదాదేవి అంగవర్ణనలో సర్వసామ్యం తీసుకొని సర్వాంగ సౌందర్యానికి ప్రతీకగా వర్ణించారు. "శోణాధరతనాకృష్ణా" అనే శ్లోకంలో గోదాదేవి సర్వనదీ స్వరూపిణిగా వర్ణించబడింది. "గాయన్తీ కృష్ణచరితం" అనే శ్లోకం గోదాదేవి జీవితం కృష్ణమయమనే భావాన్ని స్పష్టం చేస్తుంది.

"గౌరీతదీశసంధాన కుశల అనంగ పూజకా" అనుటలో మన్మధుడు రూపరి అయినా లోక క్షేమాన్నిగోరి పార్వతీ పరమేశ్వరులను కలిపిన సంధాతగా ఆతడ్ని పూజిస్తున్నది. ఇందలి గోదాదేవి విరహాను భూతులు జీవాత్మ పరమాత్మల వియోగాలుగా , మధుర భక్తికి ప్రతీకలుగా నిల్పాయన్నారు. "ఛాయేవానుగతాహారిం" అనే శ్లోకం ఆమె ఆత్మార్పణ తత్త్వాన్ని సూచిస్తుంది. ఆచార్యుల వారి భాషా పాండిత్యానికి ఈ కమల మాలిక నికషోపలం . సరస శబ్దాలంకార సొయగాలతో నిండి ధ్వన్యార్థాలతో విరాజిల్లుతూ సహృదయ పాఠకలోకాన్ని భక్తిరసాయనంలో ముంచెత్తారు ఆచార్యుల వారు.

డాక్టర్‌ఉదాలినరసింహాశాస్త్రి
ఎం.ఎ.,పి.హెచ్‌డి.

జనవాణి

-- (3 పేజీకి --)

నిందించడంతోబాటు, తెరవాటుగా చేయి అందించే అధికారులనూ, లేదా వారి నిర్లక్ష్యాన్ని నిలదీయాల్సి ఉంది.

ఎన్.ఆర్. రెడ్డి.

మద్రాసు.

డాక్టర్ శర్మకు పోటి దురదృష్టకరం

డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీతరఫున పోటీకి నిలబెట్టాలని తీసుకున్న నిర్ణయం ఎంతో తెలివితో ఆలోచించి చేసిన నిర్ణయం.

ఆయన ఉపరాష్ట్రపతిగా మాత్రమేగాక, రాజ్యాంగపు లోతుపాతు లెరిగిన మేధావిగా రాజ్యసభకు అధ్యక్షుడుగా అన్నిపార్టీల అభిమానాన్ని చూరగొన్నవారు. కేంబ్రిడ్జి, హార్వర్డు యూనివర్శిటీల నుండి డాక్టరేటును సాధించారు. మంత్రిగా , గవర్నరుగా పాలనాదక్షుడనిపించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంటుగా కూడా పేరు తెచ్చుకున్నారు.

తొమ్మిదవ రాష్ట్రపతిగా రాబోయే ఎన్నికలో ఆయన విజయఢంకా మోగిస్తారు. ప్రతిపక్షాలు అనవసర ప్రతిష్టకు ప్రాకులాడుతూ డాక్టర్ శర్మకు పోటీ పెట్టడం దురదృష్టకరం.

జె. పోలిరెడ్డి

నెల్లూరు.

చిన్నారి దౌత్యం

'రసిక్'

అవని స్థలిపై
అభివృద్ధిచెందిన , చెందుతోన్న
వందకు మించిన దేశాలకు
సంబంధించిన
వర్తమాన ప్రభుత్వాధి నేతలు,
వారిఅధికార బృందాలు
ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో
బ్రెజిల్ దేశపు రియో డిజైనరో వేదికపై
కొలువు తీరివున్నాయి శిఖరాగ్ర
సమావేశ మంటూ,
గుమికూడి వున్నాయి గుబులు
గుబులు గుండెలతో;
ఆ అపూర్వ సమావేశంలో చర్చిత
మవుతున్న అంశం-
అవని భవితవ్యం , మానవులతో సహా
అందుగల జీవరాశుల వర్తమానం,
భవితవ్యం-
ఓ మూడు దేశాల నుంచి వచ్చిన
ఓనల్గురు చిన్నారులకు
అనుమతిలభించిందిఆసభనుద్దేశించి
ప్రసంగించేందుకు
ఆ నల్గురిలో ఓ పన్నెండేళ్ళ
'సుజాకీ' అన్న చిన్నారి
కంఠం ఖంగున మ్రోగిందిలా-
" అవసరమైన పైకాన్ని తంటాలు
పడి ప్రోగుచేసి
అయిదు వేల మైళ్ళ దూరం నుండి
కదలి వచ్చా మిక్కడికి మా అంతట
మేమే
కలిసి మాటాడుదామని పెద్దలైన
మీతో-
నా భవిష్యత్తుకోసం పోరాడ వచ్చాను;
అంతే కాదు
నేల నాలుగు చెరగులా ఆకలితో
అలమటిస్తోన్న
బాలబాలికల 'అరణ్యరోదన'ను
మీకు వినిపించేందుకు
నిలిచి వున్నానిక్కడ మీ ముందు
నేను;
అంతే కాదు
ఈ మన భూగోళంపై అసంఖ్యాకంగా
హతమవుతున్న
వివిధ జీవరాశుల తరఫున,
మూగజీవాల తరఫున
ప్రసంగించేందుకు నిలబడ్డాను మీ
ముందిక్కడ;
అంతేకాదు
'ఓజోను పొర' శిథిలమైన కంతల
మూలంగా
సూర్యుని ప్రచండ మైన వెలుగులో
నడిచేందుకు
హడలి చస్తున్నానని మీతో చెప్ప
వచ్చాను;
అంతేకాదు
నా చుట్టూ ప్రసరిస్తోన్న గాలిలో
ఏ ఏ రసాయనాలున్నాయో తెలియక
శ్వాసక్రియ సాగించేందుకు కూడా
హడలి చస్తున్నానని మీతో చెప్ప
వచ్చాను;
చివరగా చేతులు జోడించి
చేయవచ్చానీ చిన్న విన్నపాన్ని-
పెద్దలారా, మాన్యులారా!
అతికించడం చేతకాని దాన్ని
చితుక గొట్టకండి, విరుగ గొట్టకండి!"
ఈ మాట లన్నది ఓ చిన్నారి బాలగాని
ఏ వివేకానందుడో , ఏ రవీంద్రుడో
కాదు
వారు కూడా ఇప్పుడు జీవించి వుంటె
తల పంకించి వుండే వారు -
పులకిత హృదయంతో
సుజాకీ శిరస్సును చుంబించి
వుండేవారు-
మరి ఆ పలికుల మాటంటారా
కాస్త చలించి నట్లే కనబడు తున్నది
ఆ కదలికపై, ఆ కంటి తడిపై
అవని భవితవ్యం నిలిచి వుంది
ముందు తరాల మేలుకొర్కి ముందు
ఆ చిన్నారి దౌత్యం బాలూకు
ఫలితం తేలనుంది
ఇలపై ప్రాణికోటి మనుగడ తేలనుంది

(13-6-92) నాటి 'హిందూ' పత్రికలోని ఒక వార్తకు స్పందించి వ్రాసిన కవిత యిది)

పంచాంగము

శుక్ర మౌఢ్యమి జరుగుచున్నది

జూన్ నెల తిథులు

జ్యేష్ఠ బహుళ

తే 27 శని ద్వాదశి రా.గ. 10.34 వ
తే 28 ఆది త్రయోదశి రా.గ. 9.30 వ
తే 29 సోమ చతుర్దశి రా.గ. 7.55 వ
తే 30 మంగళ అమా రా.గ. 6.10 వ

జూలై నెల తిథులు

ఆషాఢ శుద్ధ

తే 1 బుధ పాడ్యమి సా [illegible] వ
తే 2 గురు విదియ [illegible] వ
తే 3 శుక్ర తదియ [illegible]

స్వయంపాకుల శ్రీనివాసులు

అన్ని స్కూళ్ళ మరియు
కాన్వెంట్ల యూనిఫారం
వస్త్రములకు
డీలర్స్
BINNY
రూప్‌సాగర్
కాపువీధి-నెల్లూరు
ఫోన్: 28095.

సినిమా సినిమా సినిమా

పూజాభట్ సెక్సప్పీల్ తెలుగు తెరకు దిగుమతి!

"కామసూత్ర" (ఏకోద) ప్రకటనలలో కనిపించి నది పూజాభట్ మొద కొందరు తెలుగు నిర్మాతల దృష్టి పడింది. ఆ ప్రకటనలలోని ఆమె ఎంత సెక్సీగా కనిపించి యువతరం మనసులు దోచుకుంది గనుక ఆ పాపులారిటిని కేష్ చేసుకోవచ్చని నిర్మాతల తాపత్రయం. మొదట ఆమె మోహన్‌బాబు సక్కన ఓ చిత్రంలో నటించబోతుంది. ఆమె కాల్ షీట్లు పొందడానికి ఇతర నిర్మాతలు ఆమె రేటును పెంచినా మనం ఆశ్చర్య పోనక్కర్లేదు. కథలో , కథనంలో వైవిధ్యం చూపించలేక పోయినా మన దర్శక నిర్మాతలు ఇలాంటి అన్నిభావల తారలను చూపించడమే వైవిధ్యం భావిస్తున్నారు!

మద్రాసులో పూల గుచ్ఛాలు

మద్రాసులో ముఖ్యంగా సినిమా రంగంలో ప్రతిరోజూ ఎక్కడో ఓ చోట ఏదో ఉత్సవమో, కార్యక్రమమో ఒకటి జరుగుతూనే ఉంటుంది. అభినందించుకోవడాలు, గుట్టుగా గుడిలో పెళ్ళి చేసుకునేవారికి శుభాకాంక్షలు అందజేయడాలు, లేదా నిద్రమాత్రలు మింగి అస్పత్రి పాలైనవారు త్వరలో కోలుకోవాలని ఆశిస్తూ పూల గుచ్ఛాలు పంపడాలు మామూలే. నటుడు చంద్రమోహన్ శ్రీమతి జలంధర ("అపోహ" నాటకం రాసిన కీ.శే. డాక్టర్ గారి బాలసుందర రావు యొక్క పుత్రిక) "అమని" పేరుతో ఇదివరకున్న తన ప్లాటిస్ట్ పేరును ఇప్పుడు "రెవెన్సర్వరీ అంత్ థ్రిల్లర్" గా మార్చారు. బలవంతంగా శతదినోత్సవాలు జరిపే వారున్నంత కాలం ఇలాంటి సంస్థలకు ఏ విధమైన ధోకా ఉండదు.

సమయస్ఫూర్తి

ఆ చిత్రం పతాక సన్నివేశంలో నటులందరూ ఉండాలి. రాదాపు అందరూ

ఇది చిత్రం కాదు

ప్రేక్షకులకు ఎంతో నిరాశ కల్గించిన "బాబాయ్ హోటల్" చిత్రం పబ్లిసిటిలో "ఇది హాస్యచిత్రం కాదు" అని ప్రత్యేకంగా పేర్కొన వలసి వచ్చిన దర్శక నిర్మాతల దుస్థితిపై జాలి పరమే వారెవరూ ఉండరు. ఆ మధ్య విజయవాడలో ఎవరో శాస్త్రి ఆ "హాస్యం" అనేది కూడా తీసేశారట. దానితో "ఇది చిత్రం కాదు" అని పబ్లిసిటిలో మిగిలింది. ఈ తమాషాకు నవ్వుకోని వారెవ్వరైనా ఉంటారా?

వచ్చారు గాని ఒక కౌరెక్టర్ ఆక్టర్ మాత్రం నిరాకరణం చేత విశాఖపట్టణం నుంచి [illegible] వారు కాలేక పోయారు. అతనొక్కరు రాలేదని మాటింగ్ కేన్సిల్ చేసుకోవడానికి వీలవుతుందా? మళ్ళీ అందర్నీ సమీకరించడ మంటే మాటలా? దర్శకురాలికి మెరుపులా ఓ యోచన తట్టింది. ఆ కౌరెక్టర్ పోటోను ఎదురుగా పెట్టుకు తగిలించే ఏర్పాటు చేసి, ఒక దండ వేయించారు. పీర్‌మార్కెట్ పరిసరాలతో ఆ పాత్రకు గుంటపోటు వచ్చి హఠాత్తుగా గుటుక్కుమన్నాడని ఎవరి చేత ఒక డైలాగ్ చెప్పించారు. ఎంత జటిలమైన సమస్యను ఎంత తేలికగా పరిష్కరించుకున్నారో చూడండి! కాని, చూసే ప్రేక్షకులకు ఈ తెర వెనుక తతంగం అర్థంకాదు. సినీ మాయ అంటే ఇదే!

సీతాపతి ఛలో తిరుపతి పర్యవసానం

పై చిత్రం బాగా ఆడడం లేదు. అది చాలక ఈ చిత్ర దర్శక నిర్మాతలపై

కొరవ 10 పేజీలో




అసాధ్యురాలు చిత్రంలో నందిని

హృద్యంగావుంది: వసుంధర

అగోదక మనమన్న శిల్పం మమత పొదిగిన కావ్యం అది- అమృత ప్రాయమైన అనంత భావాల అంతరంగపు గది అది; ఓడిన మనసులో మౌనంగా ఊసులాడే మధురస్మృతి. గాయపరిన మనసును బోకొట్టే తీపి గురుతు,ప్రేమ కుసుమాలు ఎప్పటికీ వాడక సుగంధాలు అందించే ఉద్యాన వనం, అమర ప్రేమకు తాజ్ మహల్‌లా చిరస్మరణీయం!

ఇంతగా చెప్పుకోతగిన ఆ గది ఎవరిది? ఎందుకా గదికి అంత ప్రాధాన్యత?

ఆ గది రాఘవ అనే ఒక పోలీస్ ఇన్‌స్పెక్టరిది. ఆ గది 'వసుంధర' చిత్రం



కాలాకు కథకు ముఖ్యమైన ఆధారం.

రాఘవ తన భార్య గీతను మనస్ఫూర్తిగా ప్రేమిస్తారు. ఆయనకు ఆమెపై వున్న ప్రేమామరాగాలకు ఎల్లలు లేవు. ఆయన ఎల్ల వేళలా ఆమె సన్నిధిలో ఆనంద సాగరపు తుది అంచులు చేరుకునే వాడు. అమ కోకుండా ఒక విషాద పరిస్థితిలో ఆయన ఆ అమృత మూర్తిని పోగొట్టుకుంటారు. ఆమె ఆత్మీయత, ప్రేమ పవిత్రత, తన ఆత్మనుంచి చెరిగి పోకుండా , ఆమెలో గడిపిన జీవితంలోని తీపి జ్ఞాపకాలు ఎప్పుడూ జ్ఞప్తి వుంటేట్టు తన భార్య మనిషెత్తు ఫోటోను ఆమె సరసన తాను ఉన్న ఫోటోలను, ఇతర వస్తువులుచాయాన్ని ఆ గది నిండుగా అమరుస్తాడు. మనిషి పోయినా మనసు ఉండిపోయి తనతో మంతనాలాడే ప్రేమ మందిరంగా తీర్చిదిద్దుతారు. ప్రశాంతత లోపించిన రాఘవ మనసును, ఆ గది మూగ భాషతో ఓదార్చి సేద తీరుస్తుంది.

అలాంటి ఆ గదిలోని రాఘవ భార్య జ్ఞాపకాలను అతని తల్లి తొలగించి దాచేస్తుంది. చనిపోయిన వాళ్ళకోసం ప్రతుకుతూ, బ్రతికున్న వాళ్ళను చంపుకతినే రాఘవకు కనువిప్పు కలిగించేందుకు అవిరంగా చెసింది తల్లి. బ్రతికున్న తన కుమార్తె వసుంధరను, రాఘవ నిర్లక్ష్యంగా చూస్తుంటారు. కూతురువైపు కన్నెత్తి కూడా చూడరు.

కొరవ 10 పేజీలో

ఏది సూపర్ హిట్?

తమిళంలో "చినరాయుడు" చిత్రం షూటింగ్‌లో పాల్గొంటున్న విజయశాంతి ఆ చిత్రం కలెక్షన్‌లలో రికార్డు సృష్టిస్తుందన్న నమ్మకం తనకున్నట్లు చెప్పింది. ఆ తర్వాత హైదరాబాద్‌లో తమ సమర్పించే "ఆశయం" షూటింగ్‌లో ఉండగా ఈ చిత్రం వసూళ్ళలో కొత్త రాళల సృష్టిస్తుందని అంది. ఇటీవల ఆస్ట్రియాలో "నిప్పురవ్వ" షూటింగ్ ముగించుక వచ్చాక ఈ చిత్రం వసూళ్ళలో సంచలనం సృష్టిస్తుందని అంది. మూడు రికార్డులు సృష్టించే చిత్రాలే అయితే రికార్డులకు అర్థమేమిటని సినిమా వార పత్రికల రిపోర్టర్‌లకు బోధపడక బుర్రలు గోక్కున్నారట. ప్రెస్ మీట్‌లలో ఎవరి ధోరణి అయినా అరిగి పోయిన గ్రామఫోన్ రికార్డ్‌లాగే ఉంటుంది.

"చెమ్మా చెక్కా" పేరు మార్పు

"చెమ్మా చెక్కా" చిత్రం పేరు గురించి ఇటీవల "జర్మోతై"లో

ఏ తార చెప్పినా అదే రికార్డు

వచ్చిన వ్యాఖ్య డైరెక్టర్ పి.ఎన్. రామచంద్రరావుని బాగా ఆలోచింప చేసినట్లుంది. ఫలితంగా ఆ చిత్రం పేరును 'మనవరాలు పెళ్ళి 'గా మార్చడం జరిగింది. ఈ మార్పు బాగుంది.

సెన్సార్ బోర్డు ప్రశంస....

ఏదైనా చిత్రం బాగుంటే సెన్సార్ బోర్డు 'క్లీన్ సర్టిఫికెట్' ఇవ్వడంతో సరి. అంతేగాని, ప్రత్యేకించి ఆ చిత్రాన్ని ప్రశంసించడమంటూ ఉండదు. కాకపోతే ఏ మెంబరో ఆ చిత్రం బాగుందని మాట వరసకి చెప్తే, అదివార్ని వ్యక్తిగత అభిప్రాయం క్రిందకి వస్తుందేగాని, 'సెన్సార్‌బోర్డు' ప్రశంసగా పరిగణింప బడదు. ఇటీవల ఒక తమిళ చిత్రం చూసిన సెన్సార్ సభ్యుడు ఆ చిత్రం బాగుందని అంటే, వెంటనే ఆ నిర్మాత హడావిడిగా 'ప్రెస్‌మీట్' ఏర్పాటుచెసి , తన చిత్రాన్ని సెన్సార్ వాళ్ళు మెచ్చుకున్నారని చెప్పి, రాయించారు. ఇది సెన్సార్ ఆఫీసర్ దృష్టికి వెళ్ళింది. అలా రాయించడం తప్పని ఆ నిర్మాతను మృదువుగా మందలించారట. ఇప్పటికి మన తెలుగు సినిమా వార పత్రికలలో 'సెన్సార్‌బోర్డు ప్రశంస' మకుటంతో రాదాపు ప్రతి సంచికలోనూ ఇలాంటి వార్త ఏదో ఒకటి రావడం మామూలై పోయింది. ఈ అనుచిత ప్రచారం మన సెన్సార్ ఆఫీసర్ దృష్టికి వెళ్ళలేదో- లేక - వెళ్ళినా ఆయన పట్టించుకో లేదో దురుహ్యంగా ఉంది.

"కొక్కరోకో"

రాయల సీమలో 14 కళాశాలలు నిర్వహిస్తున్న డాక్టర్ ఆర్.వెంకట స్వామి , తిరుపతి వైస్ ఛైర్మన్ ఎం. వెంకట రమణలను కూడా సినిమా పరిశ్రమ ఆకర్షించింది. వీరు రూపొందించే చిత్రం తిరుపతిలో ఆగస్టులో ప్రారంభమవుతుంది.

ONIDA
ఆథరైజ్డ్ డీలరు
శ్రీదేవీ ఏజన్సీస్
కార్పొరేషన్ బ్యాంకు ప్రక్కన, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 25994
ప్రభుత్వ ఉద్యోగులకు ఋణ సౌకర్యము కలదు.

ప్రముఖ డాక్టరు రాక
ప్రముఖ యూరాలజి నిపుణులు
డా. లియోనల్ జ్ఞానదాస్ MB.,MS.,MCh (Uro) MNAMS.
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ యూరాలజి,
CMC హాస్పిటల్, వెల్లూరు.
ఈ నెల 27తేది (శనివారం) నెల్లూరు వి.పి. హాస్పిటల్‌కు వస్తున్నారు. ఈ ఒక్కరోజు మాత్రమే, మూత్రకోశ వ్యాధులు కల్గిన రోగులను పరీక్షించి, చికిత్స చేయుదురు. ముందుగా పేరు నమోదు చేసికొని, అపాయింట్‌మెంట్ తీసుకొన్న రోగులను మాత్రమే పరీక్షించెదరు. సంప్రదించవలసిన చిరునామా-
- డా. దేవరాజు వూల, MS., FACTM
మెడికల్ సూపరింటెండెంటు
బాప్టిస్టు క్రిస్టియన్ హాస్పిటల్
(అమెరికన్ అనుమతి)
రైల్వే ఫీడర్ రోడ్డు, నెల్లూరు-2
ఫోను నెం: 27207.

నెల్లూరు ప్రి.డి.ము.కోర్టులో

E.P.No. 191/90 O.S.No. 154/87

ముద్దయారు నారాయణ రాజా
డిక్రీ హోల్డరు

1.మారం అంజయ్య
2.మారం మునెమ్మ జె.డి.లు

పై డిక్రీ బాకీ గాను షెడ్యూలు దాఖలా ఆస్తిని 2/7/92 తేది ఉదయం 10.00 గంటల నుండి 5.00 గంటలలోగా పై కోర్టులో వేలము వేయబడును. ఆసక్తి గలవారు కోర్టుకు హాజరై వేలములో పాల్గొన వచ్చును.

షెడ్యూలు

నెల్లూరు జిల్లా నెల్లూరు పట్టణములో వున్న రంగనాయకుల పేట పుష్పరపాళెం వీధిలో గల ఇంటి వివరం.

వార్డు నెంబరు 8, డోర్ నెంబరు 53 గల యింటికి హద్దులు: తూర్పు:అదే యింటి ప్రహరి గోడ, దక్షిణం: జీనిగల వెంకయ్య ప్రహరి గోడ , ఉత్తరం: బజారు వీధికి పోవు సందు, పడమర: బజారునకు రాకపోకలకు వదలబడిన దారి.

పై హద్దుల మధ్యలో గల 8 అంకణములు =53.512 చ.మీ. స్థలములో , నాలుగు అంకణములలో =26.756 చ.మీలలో కట్టబడిన పూరియిల్లు. ఈ యింటికి 4/85 నుండి కరెంటు కనెక్షన్, ఒకటవ జె.డి. పేరున S.C.No. 31801 ఉన్నది. ఈ యింటి మీద 14.3.1966 తేది No.370/66గా నమోదు కాబడిన రిజిష్టరు పత్రము కలదు.

డిక్రీ హోల్డరు విలువ :
Rs: 30,000/-

అమీనా విలువ : Rs.45,000/-

S.V.Subrahmanyam
Advocate for DHr, Nellore.

హెచ్చరిక

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నెల్లూరు జిల్లా గూడూరు టౌన్ గూడూరు మున్సిపాలిటిలోని పెళ్లేటి వారి వీధి జయలక్ష్మి ప్రింటర్సు ప్రక్కన వార్డునెం. 9. డోర్ నెం. 61గల యిల్లు అందుకు సంబంధించిన ఖాళీ స్థలమునకు నేను, నామైనర్ కుమారుడు చెన్నూరు రాజేష్ హక్కు దారులమై వున్నాము. పై తెలిపిన ఆస్తిని నా భర్తగారైన స్వర్గీయ చెన్నూరు హరనాథరావు స్వయార్జితమై యున్నది. నా భర్తగారి జీవిత కాలములో ఆయన ఎలాంటి వీలునామాలు గాని, సెటిల్ మెంటులు గాని రాయలేదు. నా భర్త మరణానంతరము ఆయనకున్న యావదాస్తి నాకు, నామైనర్ కుమారునికి వారసత్వ రీత్యా సంక్రమించిన పై తెలిపిన ఆస్తి నా భర్త మరణానంతరము మా స్వాధీన అనుభవములో నున్నది. మా సమీప బంధువులైన కొంతమంది సదరు ఆస్తిని పరాధీనము చేయుటకు ప్రయత్నించుచున్నట్లు, తెలియ వచ్చుచున్నది. సదరు ఆస్తి , పై నాకు నామైనర్ కుమారునికి తప్ప మరెవ్వరికి ఎలాంటి హక్కు, అనుభవము లేదు. మా అనుమతి లేకుండా సదరు ఆస్తిని ఎవ్వరైనా పరాధీనము చేయించుకొన్నాను, చేసినను అవి నమ్ము, నా మైనర్ కుమారుని బద్ధగించవు . వారిపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది

1.N.లక్ష్మిదేవి
W/o. చెన్నూరు హరనాథరావు

2.చెన్నూరు రాజేష్, తరుపున న్యాచురల్ మైనర్ గార్డియన్ తల్లి శ్రీమతి N. లక్ష్మిదేవి
9/61.పెళ్లేటి వారి వీధి
గూడూరు , నెల్లూరు జిల్లా

జమీన్‌రైతు

సంవత్సర చందా	రూ. 75.00
ఆరు నెలలకు	రూ. 40.00
విడి ప్రతి	రూ. 1.50

చౌక తోపు అమ్మకం

ముత్తుకూరులోని గోపాలపురంలో 8ఎకరముల చౌక తోపు అమ్మకమునకు సిద్ధముగా వున్నది. వివరములకు క్రింది చిరునామాలో కలవండి

P. CHANDRA REDDY
Phone.28651 SAIBABA
COUNTRY WOOD DEPOT
JYOTHI NAGAR, NELLORE-4

ఇల్లు అమ్మబడును.

నెల్లూరు టౌన్ ఎసిటి కాలనీ డో నెం.28.297లో 33 1/3 అంకణముల స్థలం అందులోని 14 అంకణముల అధునిక వసతులు కల్గిన ఇల్లు అమ్మబడును. వివరాలకు అదే యింట్లో ఇంటి స్వంతదారైన

పి. సీతారామయ్య
అకౌంట్స్ ఆఫీసరు(రిటైర్డు)
పి.యస్.ఇ.బి. గారిని సంప్రదించండి.

విజయవాడ సబ్‌కోర్టులో

(A1) O.S. 216/78 E.P. 215/91
Between : Andhara Bank
Governorpet D.H.R.
Vijayawada.
And
Gutta Naga Ratnamma
W/o. Appaiah
చట్టన్నవరం
Nandigama
D.M.C. 1వ JDR

కృష్ణా జిల్లా నందిగామ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా చట్టన్నవరం గ్రామంలోని యీ నెంబరు Prl. decree షెడ్యూలు దాఖలా వేలం కావలసిన 1వ JDR తాలూకు స్థిరాస్తి ది.8-7-92వతేది పుదయం 10 గంటల లగాయతు వేలం వేయబడును. కనుక కావలసిన వారు పాడుకొన వచ్చునని తెలియ చేయట మయినది.

Schedule

Landed property situated at Chattannavaram, Nandigama Taluk, as mentioned below:

1st item : AC. 3-99 Cents(Hec.1.619 in D.No.96 (Full extent)
DHR Value Rs.5,000/-
Amin Value Rs.48,000/-.

2nd item : AC.2.00 cents out of two plots viz., AC.8-43 cents in D.No.98 and AC.3.22 cents in D.No.97 being bounded by : (Hec.0.809)
East : Land of GuttaNagaratnamma.South : Land of Rudrapati Samuel etc.West : Lnad of first item, North : Land of Gutta Nagaratnamma.
D.Hr. Value : Rs. 5,000/-
Amin Value : Rs.24,000/-.

3rd item : AC.2-00 cents (Hec.0.809) out of AC.11-38 in D.No. 99, being bounded by : East : Donka.,South : Land of Gutta Nagaratnamma, West : Land of Gutta Nagarathnnamma North: Vagu
D.Hr. Value : Rs. 5,000/-
Amin Value : Rs. 24,000/-
Vijayawada 10.6.92

K.L.PRASAD
Advocate for D.Hr.
Sammetavari Street
Vijayawada - 520 001.

సింహపురి

(4పేజి తరువాయి)

శ్రీ ఎన్. రవీంద్ర రావును సమావేశం అభినందించింది.

వ్యాసరచనపోటీలు

నెల్లూరుకు చెందిన యూనివర్సల్ జీనియస్ సొసైటి డిగ్రీ, పిజి విద్యార్థులకు వారానికొకసారి వ్యాసరచన పోటీలు నిర్వహించాలని నిర్ణయించింది. జిల్లా స్థాయిలో జరిగే ఈ పోటీలలో 50 వాక్యాలకు మించకుండా వ్యాసాలు వ్రాయాలి. ఆరోగ్యం, వన్యప్రాణి రక్షణ వంటి అంశాలపై పోటీ వుంటుంది. ప్రతి బహుమతి పొందిన వ్యాసానికి రూ. 108 లు నగదు బహుమతి ఇస్తారు. వివరాలకు యూనివర్సల్ జీనియస్ సొసైటి, 29/368 హరనాథపురం, నెల్లూరు - 3 అన్న చిరునామాకు వ్రాయాలి.

రాజీవ్ సద్భావన పోటీలలో విజేతలు

రాజీవ్ సద్భావనా దినం సందర్భంగా నెల్లూరు, నెహ్రూ యువ కేంద్రం నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఇద్దరు విజేతలు జాతీయ పోటీలకు అర్హత పొందారు.

హై స్కూలు - కుమారి పగడాల లావణ్య (బివిఎస్– నవాబుపేట) కాలేజిల నుంచి సుద్దపల్లి రమణయ్య (సర్వోదయ కాలేజి) వ్రాసిన వ్యాసాలను జాతీయ బహుమతులలో పరిశీలనకు గాను ఢిల్లీకి పంపారు. "జాతీయ సమగ్రత ద్వారా నవభారత నిర్మాణం –ఎదుర్కొంటున్న సమస్యలు" అనే అంశంపై ఈ పోటీ జరిగింది. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఈ పోటీలు నిర్వహిస్తూంది. రచయిత శ్రీ పాయసం సుబ్రహ్మణ్యం జిల్లా స్థాయిలో విజేతలను ఎంపికచేశారు. నెహ్రూయువకేంద్రం అధిపతి శ్రీ కె. సుధాకర రెడ్డి పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికి కృతజ్ఞతలు చెప్పన్నారు.

బెతల్ హోంలో రోటరీ మంచి నీళ్లు

పొదలకూరు రోడ్డులోని బెతల్ హోం వేళాంగణి అనాథ శరణాలయంలో మంచి నీళ్లకోసం నెల్లూరు రోటరీ క్లబ్ ఒక గొట్టపు బావి ఏర్పాటు చేసింది. కుష్టురోగులు, దిక్కులేని పసిపిల్లలు, అనాథలకు ఈ శరణాలయం ఆశ్రయం కల్పిస్తుంది. శాసన సభ్యుడు శ్రీ సివి శేషారెడ్డి పంపుకు ప్రారంభోత్సం చేశారు. రోటరీ అధ్యక్షుడు కె. బలరామిరెడ్డి సభనధ్యక్షించారు. రోటరీ మాజీ గవర్నర్ శ్రీ జెవిరెడ్డి, శ్రీ ఎం.వి కృష్ణారెడ్డి, డిడిఒ శ్రీ సతీష్ చంద్ర మాట్లాడారు. సుపీరియర్ సిస్టర్ మార్గరెట్ వందనాలు చెల్లించారు.

సర్వే శిక్షణ సెప్టెంబరు 3తేది

జిల్లాలోని గ్రామ పాలనాధికారులకు నాలుగువారాల పాటు ఇవ్వ తలపెట్టిన సర్వే ట్రైనింగ్ సెప్టంబర్ 3 తేదికి వాయిదా పడింది. ఈ కార్యక్రమం మొన్న 24 తేది నుంచి జరగవలసి వుండింది.

1 తేది నుండి లారీల బంద్

జూలై 1 తేది నుంచి లారీల బంద్ జరుగబోతూంది. జాతీయస్థాయి బంద్ ఇది. నెల్లూరు లారీలూ నిల్చిపోతాయి. ఆం.ప్ర లారీ యజమానుల రవాణాల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. గోపాల్ నాయుడు ఈ విషయం ప్రకటించారు.

ఒమ్మేనకు సన్మానం

విజయవాడ రీజినల్ రైల్వే బోర్డ్ మెంబర్‌గా నియమితులైన శ్రీ ఒమ్మేన సుబ్రహ్మణ్యంను 21 తేది ఘనంగా సత్కరించారు. శ్రీ సిసి సుబ్బారాయుడు అధ్యక్షించారు; ఎమ్మె కుమారి కె. పద్మశ్రీ ముఖ్య అతిథ్యం నెరపారు. శ్రీ పచ్చిపులుసు వెంకటేశ్వర్లు సన్మాన పత్రం చదివారు. పిసిరెడ్డి, ... గోపాలయ్య, రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. బలరామ రెడ్డి, బి. వెంకటనారాయణ, ఆర్. వెంకటేశ్వర్లు గోల్డ్ స్పాట్ కంపెనీ ఎండి బి. చిదంబరం కె. మారయ్య, రిటైర్డ్ డిఎస్‌పి ఎస్‌వి కేశవ రావు, రాజ హజరత్తయ్య తదితరులు మాట్లాడారు. శ్రీ జి.వి. సురేష్ వందనాలు చెప్పారు.

పేద పిల్లలకు ఉచిత పాఠ్యపుస్తకాలు

హైస్కూలు స్థాయి వరకు పేద హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన బాలబాలికలకు ఉచితంగా సరఫరా చేసే పాఠ్యపుస్తకాలు సిద్ధంగా వున్నాయని, సంబంధిత హెడ్మాష్టర్లు తమ స్కూలులోని పిల్లల జాబితాలు సిద్ధం చేసి రెడితే, సోషల్ వెల్ఫేర్ అధికారులు గ్రామాలకే వచ్చి పుస్తకాలు పంపిణీ చేస్తారని, డిప్యూటీ డైరెక్టర్ తెలియజేస్తున్నారు.

చిత్ర సమీక్ష

(9 పేజి తరువాయి)

అందుకు కారణం, కూతురు వసుంధరపుట్టడంతోనే భార్య గీత చనిపోవటం. కూతురు పుట్టుక తన జీవిత మాధుర్యమైన భార్య చావుకు కారణం కావటంతో . కూతురంటే రాఘవకు ఏవగింపు ఏర్పడుతుంది.

తండ్రి నిరాదరణకు గురవుతూ నాన్నమ్మ ప్రేమాదరణకు దగ్గరవుతూ వసుంధర పెరిగి పెద్దదవుతుంది. పట్టుదల గల పిల్లగా 'లా' చదివి బంగారు పతకం పొందుతుంది. "నేను అనాధనా? దారుణమైన నిరాదరణకు తాను చేసిన నేరమేమిటి?- అని పరిస్థితులు విషమించినప్పుడు వసుంధర తనను తాను ప్రశ్నించుకున్నా మరుక్షణంలో ఆత్మాభిమానాన్ని, ఆత్మస్థైర్యాన్ని గుర్తుచేసుకునేది". నా ప్రాణానికి ప్రాణమైన నా భార్యను పొట్టన పెట్టుకొని మరీ పుట్టిన నీ మనవరాలిని ఏ అనాధాశ్రమంలోనో పారెయ్యక ఈ మాత్రమైనా ఇంట్లో వుండనిచ్చాను. అందుకు సంతోషించు"- అని తల్లితో రాఘవ అన్న మాటలు విన్న వసుంధర మితిమీరిన తండ్రి అయిష్టతను భరించలేక ఇంటి నుంచి వెళ్ళిపోతుంది. రాఘవ తల్లి మానసిక వ్యధతో చనిపోతుంది. తల్లి మరణంతో రాఘవలో రేగిన మానసిక సంఘర్షణ, వసుంధర మీద మమతను రేపుతుంది. రాఘవ మనసు మార్చుకున్నా వసుంధర తన అభిప్రాయం మార్చుకోదు. తండ్రి దగ్గరకు రాకుండా వసుంధర తాను ప్రేమించిన శాంతి సాగర్‌తో వుండిపోతుంది. "ఏనాటికైనా ఆడపిల్ల పరాయి ఇంటికి పోవలసిందే గా " అని రాఘవ తృప్తి చెందుతాడు.

చిత్రం మొదటి భాగమంతా పుట్టగానే తల్లిని పొట్టన పెట్టుకున్న కూతురుపై తండ్రి ఈసడింపులు, చీదరింపులు, వీటి మధ్య పెరుగుతున్న కూతురులో కలుగుతున్న మానసిక ప్రభావాలు నేర్పుగా చూపాడు దర్శకుడు సురేష్ కృష్ణ. ఇక రెండవ భాగం బలమైన సన్నివేశాలతో వేగంగా సాగుతుంది. రాఘవ గదిలో అమర్చిన ఆయన భార్య జ్ఞాపకాల రూపాలు కూడా కళాత్మకంగా వున్నాయి. ఆ గదిలో , రాఘవ మదిలో మెదిలే భార్య తీపి జ్ఞాపకాలను ఫ్లాష్ బ్యాకులో చక చకాచూపి భార్య పట్ల రాఘవకున్న గాఢమైన ప్రేమానురాగాలకు అద్దం పట్టారు దర్శకుడు. కూతురు పట్ల క్రూరంగా ప్రవర్తించే రాఘవ నిజంగా క్రూరుడు కాదని, పరిస్థితులు అతడ్ని అలా మార్చాయని, తల్లిపట్ల రాఘవ చూపిన ప్రేమాభిమానాలతో దర్శకుడు బహుచక్కగా రుజువు చేశారు. దర్శకుడు ప్రతి అంశంలోనూ తన ప్రతిభను చూపి చిత్రానికి విలువను కూర్చారు. రాఘవ , వసుంధర పాత్రలను నేర్పుగా మలిచారు.

ఉషాకిరణ్ మూవీస్ పేరును ఈ చిత్రం బాగా పెంచింది. సహజత్వానికి దగ్గరగా వుండి, సంసార ధర్మాన్ని సంతరించుకున్న ఈ చిత్రాన్ని సకుటుంబ సమేతంగా చూడవచ్చు.

కొత్త రచయిత రాజేంద్ర కుమార్ వ్రాసిన మాటలు చిత్రానికి మరో బలం. సాహిత్యపు విలువలు కొల్లలుగావున్న వేటూరి పాటలు మరొక బలం. కీరవాణి సంగీతం మధురంగా ప్రకాష్ ఫొటో గ్రఫీ అందంగా వున్నాయి.

రాఘవగా శరత్‌బాబు, వసుంధరగా సితార, రాఘవ మిత్రుడుగా నూతన ప్రసాద్, రాఘవ తల్లిగా నిర్మల, చిన్న వసుంధరగా బేబి సునయ, కారు డ్రైవరుగా రాళ్ళపల్లి, వసుంధర ప్రియుడు శాంతి సాగర్‌గా కొత్తనటుడు . వీరందరి నటన చూచి మెచ్చుకో తగిందే కాని వారంతా చాలా గొప్పగా నటించారని వ్రాసిన దాన్ని చూచి సంతృప్తి పడితే చాలదు.

సినిమా

(9 పేజి తరువాయి)

న్యాయశాస్త్ర రీత్యా ఏదైనా చర్య తీసుకోవడానికి వీలవుతుందా అని కొన్ని చోట్ల నాయీ బ్రాహ్మణ సంఘాలవారు తమ బుర్రలు బద్దలు చేసుకుంటున్నారట. హీరో రాజేంద్ర ప్రసాద్ బార్బర్‌గా నటించి , తమ క్షురకర్మ వృత్తిని కించపరిచే రీతిలో చేశాడని వీళ్ళబాధ. వీళ్ళు ఏదైనా చర్యతీసుకునేలోగానే ఆ చిత్రం థియేటర్లలోనుంచి ఎగిరిపోవొచ్చు.

జమీన్‌రైతు

సంవత్సర చందా.	రూ. 75.00
ఆరు నెలలకు	రూ. 40.00
విడి ప్రతి	రూ. 1.50

కావలెను

సేల్స్ బాయిస్ లేక సేల్స్ గరల్స్

మా ఐస్ క్రీం కోరకు కమీషన్ పద్ధతి మీద గరల్స్, బాయిస్ కాని కావలెను. ఈ క్రింది అడ్రసునందు సంప్రదించవలెను

ప. వెంకట సుబ్బయ్య
J.V.C బిల్డింగ్స్ పోస్టాఫీసు రోడ్డు,
రామలింగాపురం, నెల్లూరు.

Our Respectable Homage to.....



Shri P.V. RAGHAVA REDDY

6-6-1909 *19-6-1992*

Management, Staff and Employees of

SRI RAGHAVA TEXTILES LIMITED TADA, A.P.	**UNIMAX INTERNATIONAL** MADRAS.	**FASHION SOURCE** LOS ANGELES, U.S.A.
VINLON SYNTHETICS LIMITED NELLORE.		**MIKES PRIVATE LIMITED** BANGALORE.
BUDGET HOTELS LIMITED BANGALORE.	**STEPRITE FOOTWEAR LIMITED** MADRAS.	MEENAKSHI SUNDARAM MICA MINES(P) LIMITED MADRAS.

ముఖ్యమంత్రి మాటకిక ఎదురులేదు !

ఢిల్లీ నుంచి తిరిగి రాగానే ముఖ్యమంత్రి ముఖంలో ఆనందం తాండవమాడుతున్నదని అందరూ పసిగట్టారు. ఎంత దాచిపెట్టుకుందామనుకున్నా, జనార్దన రెడ్డి తన సంతోషాన్ని బయట పెట్టకుండా వుండలేకపోయారు. అది అంతరంగికులకే కాదు – పత్రికల వాళ్లకు, తద్వారా ప్రత్యర్థులకూ తెలిసిపోయింది. శత్రువు నవ్వుతుంటే, తమకు ఏడుపురావడం సహజం కదా! అసమ్మతీయులు డీలా పడిపోయారు. ఆయన ఆనందం, వీరి దుఃఖం రెండూ పత్రికలలో పతాక శీర్షికలకెక్కాయి.

ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లింది రాష్ట్రపతి ఎన్నికలో డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ అభ్యర్థిత్వానికి ప్రతిపాదన చేయడం కోసం! రాష్ట్రపతి ఎన్నిక ఆయనకెంత ఆనందం ఎందుకు కలుగ జేస్తుంది. అంతకు మించిన కారణం ఏదో వుండి వుంటాలి. ప్రధాని చెప్పే ఆ కారణం. హిమయత్ నగర్‌లో తన స్నేహితుడు ఓడిపోయినందుకు పివి కుపితుడై వుంటాడని, ఎందుకిట్లా జరిగిందని నిలదీస్తాడని అందరూ భావించారు. అయితే ఆయన ప్రస్తావనే ఎత్తలేదు. ముఖ్యమంత్రి ప్రస్తావించబోతే ఆ సంగతులు నాకు తెలుసులే, నువ్వు ముందు రాష్ట్రపతి ఎన్నిక సంగతి చూడు. దక్షిణ భారతంలో ఓట్ల సేకరణ నీ బాధ్యత అన్నారట. స్నేహితుడి ఓటమికి నిజంగా కోపం వుంటే, కరుణాకరన్ వంటి సీనియర్లున్న ప్రాంతానికి బాధ్యత అప్పచెప్తారా? హిమయత్‌నగర్ ఓటమిని ప్రధాని తేలికగానైనా తీసుకొని వుండాలి లేదు అందులో జనార్దన రెడ్డి తప్పు ఏది లేదని గ్రహించి వుండాలి. రెండింటిలో ఏది నిజమైనా ముఖ్యమంత్రికి సంతోషమే.

అసమ్మతికి ఇంక తావు లేకపోవచ్చు. ఈ కారణంతోనైనా ముఖ్యమంత్రిని పదవి నుంచి దించమని ఆహం చేయాలని వారు చేసిన ప్రయత్నం వ్యర్థమై పోయింది. ముఖ్యమంత్రి మరింత బలపడి పోయారు. ప్రధాని నుంచి మెప్పుగా ఇంత పెద్ద బాధ్యత పొందిన ముఖ్యమంత్రిని కాదనే సాహసం ఏ ఎమ్మెల్యే చేయరు.

సణుగుడు

4 పేజి తరువాయి

...స్తున్నారా? తాము ప్రయాణీకుల కెంత ఇబ్బంది పెడుతున్నదీ, ఎంత దురుసుగా మాట్లాడుతున్నదీ తెలుసుకుంటున్నారా? ఏ ఒక్క నాయకుడైనా, ఆర్టీసి సిబ్బంది సత్ప్రవర్తన పై ఎప్పుడైనా, ఒక సారైనా ప్రకటన ఇవ్వగలడా?

ఆర్టీసి సిబ్బందిది మూకబలమై పోయింది. ప్రతి టౌన్‌లో, సిటీలో వారికి వేల సంఖ్యాలో జనం వున్నారు; పటిష్ఠమైన సంఘాలున్నాయి; వాటికి రాజకీయ నాయకుల అండ వుంది; వారి మద్దతు పోలీ వుంది; ఏ నాయకుడు ఏ యూనియన్ తమ సభ్యులను విచ్చల విడిగా ప్రవర్తించడానికి సహకరిస్తే ఆ సంఘానికే ఆకర్షణ. ఎలం. ఎన్నికల్లో గెలుపు. సిబ్బంది తప్పుల నెత్తి చూపే ధైర్యం ఎవరికీ లేదు. అడిగితే ఆర్టీసి సిబ్బంది దగ్గర మంచినీళ్లు పుట్టవు. ఆర్టీసి యూనియన్‌లో బలహీనులుగా మారితే ఉద్యమాలు, ఊరేగింపులప్పుడు జన సంఖ్య తగ్గుతుంది.

ఒక్కసారి రోడ్డ నిలబడ దారిన పోయే జనం అభిప్రాయాలు వింటే మాత్రం ఆర్టీసి పట్ల ప్రజలలో ఎంత ఆగ్రహం వుందో తెలుస్తుంది. కాల్పులు దాపు లేకుంటే ఈ సంఘటనలో సానుభూతి అంతా పోలీసులపై వుండేది. నడిరోడ్డు నిలిపిన బస్సులను తొలగించడం పోలీసు చేసిన మంచి పని. ఆ నిర్ణయం తీసుకున్న దశలో గాని చాలా సాహసోపేతమైనది. అంత సమయోచిత నిర్ణయం తీసుకున్న పోలీసులు తమ చేతిక, దెబ్బకి గర్వం చేసుకొని వుంటే ప్రజల మెప్పుపొందేవారు – ఇప్పుడు ఈసడింపుకు గురౌతున్నారు. అసలు పోలీసు శిక్షణలోనే ఏదో లోపం వుందా అనిపిస్తుంది. కొట్టడం, తిట్టడం ద్వారా తప్ప పరిస్థితులు అదుపు చేయలేమనే దుష్ట భావం వారిలో ప్రబలి పోయివుంది. ముందు దాన్ని సంస్కరించాలి. ఎంతటి పరిస్థితినైనా చట్టం ప్రకారం అదుపు చేయవచ్చు కదా? రోడ్డ్ నిలబెట్టిన 60 మంది ఆర్టీసి డ్రైవర్లపై కేసు పెట్టివుండవచ్చు; తీసుకెళ్లి లాకప్‌లో పెట్టివుండవచ్చు; కోర్టు శిక్ష వుండవచ్చు; లాఠీ చార్జీ, తుపాకీ కాల్పులు జరపడం వల్ల తమ అసహనాన్ని, తొందరపాటు తనాన్ని ప్రదర్శించు కోవడంతో, పాటు కార్మికుల ఐక్యమాన్ని ఎదుర్కొనే నైతిక బలం కోల్పోయారు వారు.

పోలీసుల దుందుడుకు తనానికి తగిన శిక్ష పడింది; డిఎస్‌పి బదిలీని సాధించారు కార్మికులు! కాని ఆర్‌టిసి తప్పుగా దండన లేదు. తమను ట్రాఫిక్ రూల్స్‌ను పాటించమని చెప్పడమే వారు తప్పుగా భావిస్తే [illegible] వారిని చట్టానికి అతీతులైన ప్రివిలేజ్‌డ్ క్లాసుగా పరిగణించడమే మేలు. ఎవరు తుమ్మినా, దగ్గినా బస్సులు తెచ్చి రోడ్డ్ పెట్టేందుకు అనుమతిస్తే, ఇక రోడ్లపై ట్రాఫిక్ నడవడమే మానుకోవాలి! అధికార దుర్వినియోగానికి పాల్పడిన పోలీసు అధికారులను బదిలీ చేయడంతో పాటు రోడ్లో బస్సు నిలబెట్టి అహంకార పూరితంగా ప్రవర్తించిన ప్రజలకు అసౌకర్యం కల్పించిన సిబ్బంది పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటే న్యాయానికి అర్థం వుంటుంది. అసలు న్యాయ విచారణ పరిధిలో ఈ రెండో కోణం నుంచి దర్యాప్తు జరగాలని పోలీసులెందుకు అడగరు?





"హోటల్ సుందర్" - అరవిందనగర్.

RTCబస్ డిపో ప్రక్కన, నెల్లూరు.

25-6-1982. దశమ వార్షికోత్సవం 25-6-1992.

మన ప్రియతమ ముఖ్యమంత్రి

గౌరవనీయులు శ్రీ ఎన్.జనార్దనరెడ్డి గారి

సువర్ణ హస్తాలతో ప్రారంభించి-నేటికి 10 సంవత్సరాలు పూర్తి చేసికొన్న శుభ మహోత్సవ-సందర్భంలో

ఇంతవరకు మాకు అన్ని విధాల సహాయ, సహకారమందించిన గౌరవనీయులు ముఖ్యమంత్రి గారికి, అధికారులు, శ్రేయోభిలాషులు, మా కస్టమర్స్‌కు- మిత్రులకు-

మా హృదయ పూర్వక-"నమఃసుమాంజలులు".

టిష్యూకల్చర్

(4 పేజి తరువాయి)

చెప్పుడి, అది గింజ 160 కాయలు అప్పుడైతే టిష్యూకల్చర్ ద్వారా తయారు చేయబడ్డ మొలకలన్నీ ఒకేసారి గెల తొడిగి, ప్రతి గెలకూ ఇప్పటివలె 160 కాయలు కలిగి ఉంటాయి.

ఒక్కో ప్లాంటు రకాన్ని పరిశోధనాలయంలో ఏళ్ళతరబడి దాని దిగుబడిని పరిశీలించాలి. టిష్యూ కల్చర్ ప్రక్రియ వల్ల ఈ సమస్యను అధిగమించవచ్చు.

ముఖ్యంగా పంట మొక్కల పునరుత్పత్తిలో టిష్యూకల్చరు ఉపయోగం చాలా ఉంది. కొన్ని రకాలు అసలు మొలకెత్తవు. అంటుకట్టడం శ్రమతో కూడుకున్నపని. కావలసినన్ని మొక్కలు తయారు చేసుకోలేం. అటువంటి సందర్భాలలో టిష్యూకల్చరే శరణ్యం.

నిమ్మ, కొబ్బరి, ఆయిల్ పామ్, అరటి వంటి పంటల్లో ఒక సారి హైబ్రిడ్ రకాన్ని సృష్టించిన తరువాత వాటి ప్రవర్ధనాన్ని టిష్యూకల్చరు ద్వారా లక్షల సంఖ్యలో చేపట్టవచ్చు. అంతేగాక సీజనుతో నిమిత్తం లేకుండా సంవత్సరం పొడవునా టిష్యూకల్చరు ప్రక్రియ ద్వారా మొక్కల్ని పునరుత్పత్తి చేయవచ్చు. [illegible] అధిగమించడం జరిగింది.

[illegible]

టిష్యూ కల్చరు వల్ల ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నా, ఈ ప్రక్రియకు సాంకేతిక పరిజ్ఞానం, సదుపాయాలు ఎక్కువ కావాలి. మొక్కను శీతలీకరణ గదుల్లో పెంచుతారు. తరువాత వాటిని మామూలు పరిస్థితులకు అలవాటు చేస్తారు. అందువల్ల వీటి కొనుగోలు చేసిన రైతులు టిష్యూకల్చరు మొక్కలు తమ పొలంలో బ్రతికేవా లేదా అని తరచూ చెప్పుంటారు. దీనికి కొంత శ్రద్ధతీసుకుంటే ఈ సమస్య వుండదు.

అంతేగాక టిష్యూకల్చరు మొక్కల ఖరీదు కాస్త ఎక్కువనే చెప్పాలి. గులాబీలు, చేమంతులంటే పరవాలేదు. విలక ఏ పావలాకో, అర్ధరూపాయికో వచ్చే అరటి, టిష్యూకల్చరుచేస్తే మొక్క 6 నుంచి 8 రూపాయలు అవుతుంది. ప్రభుత్వం ఇక్కడ గూడ సబ్సిడీ జర్మింపచేసుకోంది అందుకని తక్కువ ఖర్చుతో టిష్యూకల్చరు మొక్కలు రైతులకు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరగాలి.

దాదాపు గత అర్ధ శతాబ్ది నుంచి టిష్యూకల్చరు ప్రక్రియ పాశ్చాత్య దేశాల్లో అమల్లో వుంది. మన దేశంలో గడచిన సంవత్సరాలలోనే అవగాహనలోకి వచ్చింది. మన రాష్ట్రంలో గూడ చాలామంది



పువ్వుతొడిగి గెలతీసిన టిష్యూ కల్చర్ అరటి చెట్టు

పారిశ్రామిక వేత్తలు టిష్యూకల్చరును చేపట్టారు. [illegible] రైతులకు అందుబాటులో [illegible]. ఇంకా ఈ రంగంలో [illegible] ప్రయోగాలు దాదాపు అన్ని మొక్కలను టిష్యూకల్చరు ద్వారా పునరుత్పత్తి చేసేందుకు [illegible] రంగంలో [illegible] పూలమొక్కల రంగంలో [illegible] సృష్టించగలవు.

ఇల్లు అమ్మబడును

డో.నెం.12/33 గుంటూరు వెంకట సుబ్బారెడ్డి వీధి [illegible] 31 అంకణముల [illegible] 9 అంకణముల [illegible] వివరాలకు [illegible]

కావలెను

18 సంవత్సరములు నిండిన 5 వ తరగతి వరకు చదువుకొనియున్న యువకులు నెల్లూరులో ఒక చిన్న పారిశ్రామిక సంస్థ యందు తాత్కాలికంగా పనిచేయుటకు కావలయును.

అభ్యర్థి పూర్తి వివరములతో యీ క్రింది అడ్రసుకు 10.7.1992 తేది లోగా దరఖాస్తులు పంపవలయును.

ఎస్ఆర్‌కె ఇండస్ట్రీస్
నాగేంద్ర నగర్
(శెట్టిగుంటరోడ్డు)
నవాబుపేట – నెల్లూరు - 2

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore